ప్రభాత PRABHATA SURYA
# సూర్య
తెలుగు దిన పత్రిక
www.suryaa.news
వేల రూ.5/ - పేజీలు : 8 గురువారం 14 ఆగస్టు 2025 సంపుటి: 01, సంచిక : 80
PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

## బ్యాంక్ స్టాక్స్‌లో అమ్మకాలు..
## 24,500 దిగువకు నిఫ్టీ

దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు నష్టాల్లో ముగిశాయి. ఉదయం లాభాల్లో ప్రారంభమైన సూచీలు.. రోజంతా ఒడుదొడుకులు ఎదుర్కొని ఆఖరికి నష్టాల్లో ముగిశాయి. ఫైనాన్షియల్, ఎఫ్ఎంసీజీ, రియల్టీ షేర్లలో అమ్మకాలు సూచీలపై ప్రభావం చూపాయి. ముఖ్యంగా హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్ షేర్లలో అమ్మకాలు సూచీలపై ఒత్తిడి పెంచాయి. జులై నెలకు సంబంధించి భారత్, అమెరికా ద్రవ్యోల్బణ గణాంకాలు వెలువడనుండడంతో మదుపర్లు అప్రమత్తత పాటిస్తున్నారు. ఈ గణాంకాలు వడ్డీ రేట్ల అంశాన్ని ప్రభావితం చేయనున్నాయి. దీనికితోడు అమెరికా- రష్యా మధ్య ఆగస్టు 15న జరగనున్న చర్చలపైనా మదుపర్లు దృష్టి సారించారు.

విలేకరులు కావలెను
సీనియర్ జర్నలిస్టుల సారధ్యంలో వస్తోన్న జాతీయ తెలుగు దినపత్రిక 'సూర్య' కి నిబద్ధత కలిగిన యువ, నవతరం కలం యోధులు కావాలి.
96667 32777
ప్రభాత సూర్య
www.suryaa.news

# జోరువాన.. యమ యాతన

- హైదరాబాద్ సహా పలు జిల్లాల్లో భారీ వర్షాలు
- ఉమ్మడి ఆదిలాబాద్‌లో కుండపోత
- మంచిర్యాల జిల్లా కన్నెపల్లిలో అత్యధికంగా 23.3 సెం.మీ.
- పొంగి పొర్లుతున్న వాగులు, వంకలు
- రాష్ట్రంలో మరో నాలుగు రోజులు భారీ వర్షాలే
- నేడు మూడు జిల్లాల్లో పాఠశాలలకు సెలవు



సూర్య హైదరాబాద్/వరంగల్

రాష్ట్రవ్యాప్తంగా బుధవారం ఎడతెరిపి లేకుండా కుండపోత వర్షం కురిసింది. రాజధాని హైదరాబాద్‌తో పాటు పలు జిల్లాల్లో భారీ వర్షపాతం నమోదైంది. చెరువులు, వాగులు, వంకలు పొంగిపొర్లడంతో రాకపోకలు స్తంభించిపోయాయి. పల్లె, పట్టణం తేడా లేకుండా చాలాచోట్ల రోడ్లు, కాలనీలపైకి వరదనీరు చేరడంతో జనజీవనం అతలాకుతలమైంది. ప్రధానంగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో మంగళవారం అర్ధరాత్రి నుంచి బుధవారం ఉదయం వరకు జోరువాన కురిసింది. కన్నెపల్లి (మంచిర్యాల జిల్లా)లో అత్యధికంగా 23.3 సెం.మీ. వర్షపాతం నమోదైంది. భీమిని (మంచిర్యాల)లో 22.6, రెబ్బెన (కుమురం భీం)లో 22 సెం.మీ. వర్షం పడింది. పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ప్రభావంతో రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో వచ్చే నాలుగు రోజుల పాటు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని.. ఉరుములు మెరుపులు, గంటకు 40 నుంచి 50 కి.మీ. వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం - మిగతా2లో



## ఇకపై ఒక్కరోజులోనే వీసా జారీ

- నిబంధనలను సరళతరం చేసిన కేంద్రం
- విదేశీ విభాగ ఉన్నతాధికారులతో కేంద్రమంత్రి బండి సంజయ్ సమావేశం
- 2024లో జారీ చేసిన మొత్తం వీసాలలో ఈ-వీసాల వాటా 65.15 శాతం
- వీసా విధానాల సులభతరం వల్ల వీసా జారీ సగటు సమయం కొన్ని వారాల నుంచి ఒక రోజులో..



## వారి నుంచి నాకు ముప్పు ఉండొచ్చు

- సావర్కర్, గాడ్సే భావజాలాన్ని అనుసరిస్తున్న వారి నుంచి తనకు ముప్పు పొంచి ఉండొచ్చు
- తనకు అవసరమైన భద్రత అందించడం కేంద్రం బాధ్యత
- కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ

## నెలాఖరులోగా ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవం

- ఏర్పాటుచేయాలని అధికారులకు సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశం
- సౌకర్యవంతంగా ఇంటిగ్రేటెడ్‌సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు
- భూధార్ నంబర్ల కేటాయింపునకు ప్రణాళికలు రూపొందించాలి
- రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖలపై సమీక్షలో సీఎం వెల్లడి



సూర్య హైదరాబాద్


రాష్ట్రవ్యాప్తంగా భూములకు భూధార్ నంబర్ల కేటాయింపునకు అవసరమైన ప్రణాళికలు రూపొందించాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖలపై సీఎం బుధవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పలు జిల్లాల్లో పెద్ద సంఖ్యలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పూర్తయిందని అధికారులు సీఎం దృష్టికి తీసుకెళ్లగా.. ఈ నెలాఖరులోగా ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. రెవెన్యూ సదస్సుల్లో వారసత్వ, మ్యుటేషన్‌కు సంబంధించి స్వీకరించిన దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని చెప్పారు. లైసెన్స్‌డ్ సర్వేయర్లు సర్వే చేసిన అనంతరం రెగ్యులర్ సర్వేయర్లు వాటిని స్క్రూటినీ చేసేలా చూడాలని ఆదేశించారు. కోర్ అర్బన్ ఏరియాలో నూతనంగా నిర్మించనున్న 10 - మిగతా2లో



## ఛత్తీస్‌గఢ్‌లో ఎన్‌కౌంటర్

- ఇద్దరు మావోయిస్టు అగ్రనేతలు మృతి
- అటవీప్రాంతంలో బుధవారం పోలీసులు, మావోయిస్టుల మధ్య ఎదురుకాల్పులు

## తెరపైకి నాలుగు ఇంట్రాస్టేట్ లింక్ ప్రాజెక్టులు




- తుంగభద్ర నదిపై సుంకేశుల బరాజ్ ఎగువభాగంలో 20 టీఎంసీలతో ఏపీ ప్రతిపాదించిన గుండ్రేవుల రిజర్వాయర్
- గోదావరి- కావేరి అనుసంధానం తొలిదశ కింద ప్రతిపాదించిన ఏపీ
- ఇంట్రా లింకు ప్రాజెక్టులుగా చింతలపూడి, ఉత్తరాంధ్ర, పల్నాడు, గుండ్రేవుల రిజర్వాయర్లు
- ఏపీ ప్రతిపాదనలపై అధ్యయనానికి డీపీఆర్ సమర్పించాలని కోరిన ఎన్‌డబ్ల్యూడీఏ
- ఇచ్చంపల్లి వద్ద బరాజ్ నిర్మాణానికి తెలంగాణ ఓకే.. ఏపీ ఇంట్రా లింకులపై అభ్యంతరాలు
- ఈ నెల 22, 27న జరగనున్న ఎన్‌డబ్ల్యూడీఏ సమావేశాల్లో జరగనున్న వాడీవేడి చర్చ



## ఎందుకంత దూకుడు?

- హైడ్రా తీరుపై మరోసారి హైకోర్టు ఆగ్రహం
- మీరేమైనా యుద్ధానికి వెళ్తున్నారా?.. వాహనాలకు ఆ రంగులేంటి?
- తీరు మార్చుకోకుంటే కఠిన నిర్ణయాలు

సూర్య హైదరాబాద్

రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం ఖానామెట్ సర్వే నంబర్ 37, 38/1లో 1.07 ఎకరాల భూమిపై ఎందుకంత దూకు డుగా వెళ్తున్నారని హైడ్రా (హైదరాబాద్ విపత్తు ప్రతిస్పందన, ఆస్తి సంరక్షణ విభాగం) కమిషనర్ ఏవీ రంగనాథ్‌ను హైకోర్టు ప్రశ్నించింది. తదుపరి ఆదేశాలిచ్చే వరకు స్టేటస్‌కో ఆదేశాలు పాటించాలని చెప్పినా వినకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇది కోర్టు ధిక్కరణ కిందకే - మిగతా2లో

## వారి సభ్యత్వాలు రద్దు!

### ఎమ్మెల్సీలుగా కోదండరాం, అమేర్ అలీఖాన్‌ల నియామకంపై సుప్రీం సంచలనాత్మక తీర్పు

- గవర్నర్ కోటా నామినేషన్లపై మధ్యంతర ఉత్తర్వు సవరణ
- మధ్యంతర ఉత్తర్వు మేరకు తీసుకున్న చర్యలన్నీ రద్దయినట్టేనన్న ధర్మాసనం
- భవిష్యత్ నామినేషన్లు తుది తీర్పునకు లోబడి ఉంటాయని స్పష్టీకరణ
- తదుపరి విచారణ సెప్టెంబర్ 17కు వాయిదా



సూర్య హైదరాబాద్

గవర్నర్ కోటాలో తెలంగాణ శాసనమండలికి ఎన్నికైన ప్రొఫెసర్ కోదండరాం, అమేర్ అలీఖాన్‌ల సభ్యత్వాలను రద్దు చేస్తూ సుప్రీంకోర్టు సంచలనాత్మక తీర్పు వెలువరించింది. గతేడాది ఆగస్టు 14న సుప్రీంకోర్టు ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వును ధర్మాసనం తాజాగా సవరించింది. మధ్యంతర ఉత్తర్వు మేరకు తీసుకున్న చర్యలు ఏవైనా రద్దయినట్టేనని పేర్కొంది. మధ్యంతర ఉత్తర్వులోని.. 'తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పుపై స్టే విధిస్తున్నాం..' అనే వాక్యాన్ని తొలగిస్తున్నట్లు తెలిపింది. దీంతో 2024 ఆగస్టు 16న ప్రొఫెసర్ కోదండరాం, అమేర్ అలీఖాన్‌లు ఎమ్మెల్సీలుగా చేసిన ప్రమాణ స్వీకారాలు రద్దయినట్టయ్యింది. గవర్నర్ కోటాకు సంబంధించి భవిష్యత్తులో జరిగే నామినేషన్లు సుప్రీంకోర్టు తుది తీర్పునకు లోబడి ఉంటాయని స్పష్టం చేసింది. కోదండరాం, అమేర్ అలీఖాన్‌ల నామినేషన్‌ను సవాల్ చేస్తూ దాసోజు శ్రవణ్‌కుమార్, కుర్రా సత్యనారాయణ దాఖలు చేసిన పిటిషన్‌పై తాజాగా విచారణ చేపట్టిన జస్టిస్ - మిగతా2లో

# జోరువాన.. యమ యాతన

-మొదటిపేజీ తరువాయి

ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు. జీహెచ్ఎంసీ పరిధిలోని పలు ప్రాంతాల్లో గురువారం 7 నుంచి 12 సెం.మీ. వర్షం కురిసే అవకాశం ఉందని ప్రకటించారు. ఉత్తర తెలంగాణలో 17వ తేదీన వర్షపాతం అధికంగా ఉండే అవకాశం ఉందని వెల్లడించారు. మెదక్, సంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల్లో అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ హెచ్చరించడంతో ఆ జిల్లాల్లో గురువారం ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలన్నిటికీ సెలవు ప్రకటిస్తూ పాఠశాల విద్యాశాఖ సంచాలకుడు డాక్టర్ నవీన్ నికోలస్ ఉత్తర్వులు జారీ చేశారు.

**ఉదయం నుంచే ధాటిగా...**

బుధవారం ఉదయం నుంచే వర్షాలు ధాటిగా ప్రారంభమయ్యాయి. తాండూరు (మంచిర్యాల) 18.2, చిట్యాల (భూపాలపల్లి)లో 18 సెం.మీ., మంగపేట (ములుగు) 16.4, నెన్నెల (మంచిర్యాల) 14.6, గిన్నెదరి (కుమురంభీం) 14.3, జంబుగ 13.8, జంకాపూర్ (మంచిర్యాల)లో 13.7, రేగొండ (భూపాలపల్లి)లో 13.3, కుంచవల్లి (కుమురంభీం)లో 12.7 సెం.మీ వర్షపాతం నమోదైంది. సిద్దిపేట జిల్లా పెద్దాపూర్, కరీంనగర్ జిల్లా పోచంపల్లి, ములుగు జిల్లా వెంకటాపురం, చెల్పూరు, మంగపేట, సూర్యాపేట జిల్లా అలంగపురం, పెద్దపల్లి జిల్లా శ్రీరాంపూర్, కరీంనగర్ జిల్లా చిగురుమామిడిలలో భారీ వర్షపాతం నమోదైంది.

**రాజధానిలోనూ..**

రాజధాని హైదరాబాద్‌లో బుధవారం భారీ వర్షం కురిసింది. దక్షిణ నగరంలోని మామిడిపల్లి, శంషాబాద్, రాజేంద్రనగర్, చార్మినార్ ప్రాంతాల్లో వరుణుడు బీభత్సం సృష్టించాడు. బాలాపూర్ మండలంలోని మామిడిపల్లిలో రాత్రి 9 గంటల వరకు 9.35 సెం.మీ. గరిష్ఠ వర్షపాతం నమోదవగా, శంషాబాద్‌లో 8.7 సెం.మీ. వర్షం కురిసింది. హైటెక్‌సిటీ నుంచి ఖైరతాబాద్ వరకు ఓ మోస్తరు వాన కురవగా, ఉత్తర భాగంలోని శామీర్‌పేట, అల్వాల్, కొంపల్లి చుట్టుపక్కల ప్రాంతాల్లో తేలికపాటి జల్లులు పడ్డాయి. గగన్‌పహాడ్‌లో విమానాశ్రయం వైపు వెళ్లే బెంగళూరు హైవేపై మోకాల్లోతు నీరు ప్రవహించింది. నాలుగేళ్ల కిందట జల్‌పల్లిలో ఎదురైన తీవ్రమైన ముంపు సమస్య పునరావృతమైంది. పదుల కొద్దీ కాలనీలు నీట మునిగాయి. పాతబస్తీలోని యాకుత్‌పురలో మహ్మద్ గౌస్ అనే యువకుడు ప్రమాదవశాత్తు జారి నాలాలో పడగా.. హైడ్రా సిబ్బంది నిచ్చెన సాయంతో రక్షించారు. వర్ష హెచ్చరికలు, ఉద్యోగులకు వర్క్ ఫ్రం హెూం ప్రకటనలతో రహదారులపై వాహనాల రాకపోకలు ఓ మోస్తరుగానే కనిపించాయి.

**ఆదిలాబాద్ అతలాకుతలం**

ఆదిలాబాద్ జిల్లా తాండూరులోని రైల్వే అండర్ బ్రిడ్జి నీట మునిగింది. ముందుజాగ్రత్తగా రైల్వే గేటును అధికారులు మూసివేశారు. భీమిని మండలం పెద్దపేట, రాజారం మధ్య వాగు ఉప్పొంగడంతో రాకపోకలు నిలిచాయి. చిన్నతిమ్మాపూర్ వద్ద ఎర్రవాగు ఉప్పొంగింది. నల్లవాగు ఉప్పొంగడంతో పంట పొలాలు నీట మునిగాయి. కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో వర్షం దంచికొడుతుండడంతో వాగులు ఉద్ధృతంగా ప్రవహిస్తున్నాయి. తిర్యాని మండలం మాణిక్యపూర్‌వాగు ప్రవాహ తీవ్రత కారణంగా రాకపోకలు నిలిచిపోయాయి. ఆసిఫాబాద్‌లోని సందీప్‌నగర్‌లో ఇళ్లలోకి వర్షపు నీరు చేరడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మంచిర్యాల జిల్లా తాండూరు మండలం దొడ్డిగూడెంలో పురిటినొప్పులతో బాధపడుతున్న కొడప యమునను ఆసుపత్రికి తరలిస్తుండగా.. దారిలో నస్పూర్ వాగు పొంగిపొర్లటంతో చాలాసేపు అక్కడే వేచిచూడాల్సి వచ్చింది. తాండూరు ఎస్సై కిరణ్ ఆధ్వర్యంలో పోలీసులు వచ్చి యమునను స్ట్రెచర్‌పై ఉంచి తాళ్లసాయంతో వాగు దాటించి బెల్లంపల్లి ఆసుపత్రికి తరలించగా ఆమె మగబిడ్డకు జన్మనిచ్చింది. నిర్మల్ జిల్లాలోని కడెం జలాశయం రెండు గేట్లు, స్వర్ణ, గడ్డెన్న జలాశయాల నుంచి ఒక్కో గేటు ఎత్తి.. నీటిని దిగువకు వదిలేశారు.

**నేడు జిల్లాలకు వర్ష హెచ్చరికలు ఇలా..**

రెడ్ ఎలర్ట్: సంగారెడ్డి, మెదక్, మేడ్చల్, వికారాబాద్, యాదాద్రి భువనగిరి, ఖమ్మం, భద్రాద్రి, భూపాలపల్లి, ములుగు

ఆరెంజ్: హైదరాబాద్, హనుమకొండ, ఆదిలాబాద్, జనగామ, కామారెడ్డి, ఆసిఫాబాద్, మహబూబాబాద్, మంచిర్యాల, నల్గొండ, రంగారెడ్డి, సిద్దిపేట, వరంగల్

యెల్లో : నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, పెద్దపల్లి, కరీంనగర్

**ఓరుగల్లుకు మిగిలిన గాయం**

ఉమ్మడి వరంగల్ జిల్లాలో వాగులు ఉద్ధృతంగా ప్రవహిస్తున్నాయి. వరద నష్టాలు చూసి ముంపు కాలనీల ప్రజలు భోరుమంటున్నారు. వరంగల్ నగరంలోని నివాస ప్రాంతాలను ముంచెత్తిన వరదనీరు పూర్తిగా తగ్గలేదు. మైసయ్యనగర్‌లో ఇప్పటికీ ఇళ్లలో నీరు ఉంది. మంగళవారం రాత్రి ములుగు జిల్లా మంగపేట మండలంలో భారీ వర్షం కురిసింది. పలుచోట్ల వరినాట్లు నీట మునగడంతో పాటు పొలాల్లో ఇసుక మేటలు వేయడంతో రైతులు నష్టపోయారు. హనుమకొండలోని పలు లోతట్టు ప్రాంతాలు నీట మునిగాయి. కాజీపేట, హసన్‌పర్తి, రెడ్డిపురం, హంటర్‌రోడ్, గోకుల్‌నగర్, అంబేడ్కర్ నగర్, న్యూ శాయంపేటలోని లోతట్టు ప్రాంతాల్లోకి నీరు చేరింది. హైదరాబాద్‌లో హిమాయత్‌సాగర్ జలాశయం నుంచి క్రస్టు గేట్లు మూడు అడుగుల మేర ఎత్తి నీటిని దిగువకు వదులుతుండటంతో ఓఆర్ఆర్ సర్వీసు రోడ్డులో వంతెన పైనుంచి పారుతున్న వరద నీరు

**సహాయ చర్యలకు మంత్రి పొంగులేటి ఆదేశం**

భారీ వర్షాల కారణంగా జనజీవనానికి ఆటంకం లేకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని రెవెన్యూ అధికారులను రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశించారు. భారీ వర్షాల ప్రభావిత జిల్లాల కలెక్టర్లతో బుధవారం మంత్రి మాట్లాడారు. “అధికారులు పూర్తి అప్రమత్తంగా ఉండాలి. లోతట్టు, వరద ముంపు ప్రాంతాల్లో ప్రత్యేక చర్యలు చేపట్టాలి. ప్రతి జిల్లా కేంద్రంలో కంట్రోల్ రూం నిరంతరం పనిచేయాలి. హనుమకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, భూపాలపల్లి జిల్లాలపై ఎక్కువగా దృష్టి సారించాలి” అని మంత్రి పేర్కొన్నారు.

**వర్షాలపై మంత్రి ఉత్తమ్ సమీక్ష**


భారీవర్షాల నేపథ్యంలో నీటిపారుదలశాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆ శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆదేశించారు. రానున్న 72 గంటలు అధికారులు ఆయా కేంద్రాల్లోనే ఉండాలని, ప్రాజెక్టులు, ఆనకట్టలు, కాలువలు, చెరువులను 24 గంటలూ పరిశీలిస్తుండాలని స్పష్టం చేశారు. మంత్రి బుధవారం ఉన్నతాధికారులు, ఇంజినీర్లతో సమీక్ష నిర్వహించారు. ప్రధాన ప్రాజెక్టుల వద్ద నీటి ప్రవాహ పరిస్థితి, కృష్ణా, గోదావరి నదులు, ఉపనదుల ఇన్‌ఫ్లో, ప్రాజెక్టుల నీటిమట్టాలు అడిగి తెలుసుకున్నారు. “జిల్లా కలెక్టర్లు, రెవెన్యూ, పోలీసు ఇతర అన్నివిభాగాల అధికారులతో నీటిపారుదలశాఖ అధికారులు సమన్వయం చేసుకుంటూ నష్టాలు వాటిల్లకుండా చూడాలి” అని ఆదేశించారు. ఈ సమావేశంలో నీటిపారుదలశాఖ ముఖ్యకార్యదర్శి రాహుల్ బొజ్జా, ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్, సంయుక్త కార్యదర్శి కె.శ్రీనివాస్, ఈఎన్‌సీ అంజద్ హుస్సేన్, జిల్లాల సీఈలు పాల్గొన్నారు.

**వైద్యాధికారులకు మంత్రి దామోదర్ ఆదేశాలు**

రాష్ట్రానికి మూడు రోజులపాటు భారీ వర్ష సూచనలున్నందున వైద్యాధికారులు, సూపరింటెండెంట్లు, ఆర్ఎంఓలు, డాక్టర్లు, సిబ్బంది కచ్చితంగా ఆసుపత్రుల్లోనే నివాసం ఉండాలని మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశించారు. వైద్యారోగ్యశాఖ ఉన్నతాధికారులతో బుధవారం మంత్రి టెలికాన్ఫరెన్స్‌లో మాట్లాడుతూ..‘ఈ మూడు రోజులు ఉండేందుకు అనుగుణంగా ఆసుపత్రుల్లో ఏర్పాట్లు చేసుకోవాలి. అందరి సెలవులు రద్దు చేయాలి. అత్యవసర పరిస్థితుల్లో వచ్చే రోగులు, గర్భిణులకు తక్షణమే వైద్య సేవలు అందించాలి. ప్రసవం సమయం దగ్గరగా ఉన్న గర్భిణులను గుర్తించి వారిని ఇళ్ల నుంచి ఆసుపత్రులకు తరలించి సేవలందించాలి’ అని పేర్కొన్నారు.

# తెరపైకి నాలుగు ఇంట్రాస్టేట్ లింక్ ప్రాజెక్టులు

హైదరాబాద్




సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణ విషయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నాలుగు కొత్త ప్రతిపాదనలను తెరపైకి తీసుకొచ్చింది. గోదావరి%–%కావేరి అనుసంధాన ప్రాజెక్టు తొలిదశలో భాగంగా తమ రాష్ట్రంలోని చింతలపూడి ఎత్తిపోతల పథకం, బాబూజగ్జీవన్‌రామ్ ఉత్తరాంధ్ర సుజల స్రవంతి, వైఎస్సార్ పల్నాడు కరువు నిర్మూలన ప్రాజెక్టులతోపాటు కొత్తగా కట్టాల్సిన గుండ్రేవుల రిజర్వాయర్ ..అనే నాలుగు కొత్త ఇంట్రా స్టేట్ లింక్ ప్రాజెక్టులను నేషనల్ వాటర్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ (ఎన్‌డబ్ల్యూడీఏ)కి ఏపీ ప్రభుత్వం ప్రతిపాదించింది. ఒక రాష్ట్రం అంతర్గతంగా చేపట్టే నదుల అనుసంధాన ప్రాజెక్టులనే ఇంట్రా స్టేట్‌లింక్ ప్రాజెక్టులుగా పరిగణిస్తారు. గోదావరి%–%కావేరి అనుసంధాన ప్రాజెక్టుపై 2023 డిసెంబర్ 18న విజయవాడలో ఏపీతో ఎన్‌డబ్ల్యూడీఏ నిర్వహించిన సమావేశంలో ఈ మేరకు నాలుగు ఇంట్రా స్టేట్ లింక్ ప్రాజెక్టుల ప్రతిపాదనలు చేసింది. దీనిపై అధ్యయనం చేసేందుకు సంక్షిప్త నోట్/సవివర పథక నివేదిక(డీపీఆర్)ను సమర్పించాలని నాటి సమావేశంలో ఎన్‌డబ్ల్యూడీఏ ఏపీకి సూచించింది.

2024 జూలై 8న ఈ ప్రాజెక్టులకు సంబంధించిన కాన్సెప్ట్యువల్ నోట్స్‌ను ఎన్‌డబ్ల్యూడీఏకి ఏపీ సమర్పించగా, డీపీఆర్‌లు పెండింగ్‌లో ఉన్నాయి. ఈ నెల 22న హైదరాబాద్‌లోని జలసౌధలో గోదావరి%–%కావేరి అనుసంధాన ప్రాజెక్టుపై నిర్వహించనున్న 6వ సంప్రదింపుల సమావేశ ఎజెండాలో ఈ విషయాన్ని ఎన్‌డబ్ల్యూడీఏ పొందుపరచడంతో తొలిసారిగా ఏపీ ప్రతిపాదనలు వెలుగులోకి వచ్చాయి.

**ఆ ఇంట్రా లింక్ ప్రతిపాదనలు ఇవే**

‘ పోలవరం ప్రాజెక్టుకు దిగువన గోదావరి ఎడమగట్టుపై చింతలపూడి వద్ద నిర్మిస్తున్న ఎత్తిపోతల పథకాన్ని తొలి ఇంట్రా లింక్ ప్రాజెక్టుగా ఏపీ కొత్తగా ప్రతిపాదించింది. 53 టీఎంసీల గోదావరి వరద జలాలను తరలించి నాగార్జునసాగర్ ఎడమకాల్వ ఆయకట్టును స్థిరీకరించాలని లక్ష్యంగా పెట్టుకుంది.

‘ పోలవరం ప్రాజెక్టుకు దిగువన గోదావరిపై కుడిభాగం నుంచి 63 టీఎంసీల వరద జలాలను తరలించడానికి చేపట్టిన ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ఎత్తిపోతల పథకాన్ని ఏపీ రెండో ఇంట్రా లింక్ ప్రాజెక్టు కింద కొత్తగా ప్రతిపాదించింది. దీని ద్వారా గోదావరి వరద జలాలను పోలవరం ఎడమ ప్రధాన కాల్వలోకి 162 కి.మీ.ల వద్ద ఎత్తిపోసి ఉత్తరాంధ్ర జిల్లాలుకు తరలించడానికి ఈ ప్రాజెక్టును చేపట్టింది. పర్యావరణ అనుమతులు లేకుండా చేపట్టడంతో ఈ రెండు ప్రాజెక్టుల పనులపై ఇప్పటికే ఎన్జీటీ స్టే విధించడంతోపాటు రూ.200 కోట్ల జరిమానా సైతం విధించింది. ‘ గోదావరి%–%బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టులో భాగంగా ఏపీ ప్రతిపాదించిన వైఎస్సార్ పల్నాడు కరువు నిర్మూలన పథకాన్ని మూడో ఇంట్రా లింక్ ప్రాజెక్టుగా ఏపీ చూపించింది. పోలవరం కుడి ప్రధాన కాల్వ నుంచి తరలించిన నీటిని ప్రకాశం బరాజ్‌కు ఎగువన కృష్ణానదిలో వేసి అక్కడి నుంచి లిఫ్టు ద్వారా పల్నాడు జిల్లాకు తరలించడానికి ఈ ప్రాజెక్టును చేపట్టింది. రూ.6 వేల కోట్లతో ఈ ప్రాజెక్టుకు గతంలో ఏపీ పరిపాలనాపర అనుమతులు జారీ చేయగా, ఇప్పటికే రూ.1,000 కోట్ల విలువైన పనులూ పూర్తయ్యాయి. ‘ నాలుగో ఇంట్రా లింక్ ప్రాజెక్టుగా 20 టీఎంసీల సామర్థ్యంతో సుంకేశుల జలాశయానికి 19 కి.మీ.ల ఎగువన తుంగభద్ర నదిపై గుండ్రేవుల రిజర్వాయర్ నిర్మాణాన్ని ఏపీ ప్రతిపాదించింది. గుండ్రేవుల రిజర్వాయర్‌లో నిల్వ చేసిన నీటిని కేసీ కాల్వ కింద కడప జిల్లాలో ఉన్న చివరి ఆయకట్టుకు సాగునీరు అందిస్తామని ఏపీ పేర్కొంది. ఈ ప్రాజెక్టుతో ఏపీతోపాటు తెలంగాణలో మొత్తం 3,003.24 హెక్టార్ల భూసేకరణ చేపట్టాల్సి ఉంటుందని తెలిపింది. తెలంగాణలోని ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని పెద్దుధన్వాడ, వెనిసోమపురం, కేశవపురం గ్రామాలు పూర్తిగా, కుటుకునూరు, కిసాన్‌సాగర్ గ్రామాలు పాక్షికంగా ముంపునకు గురవుతాయని కాన్సెప్ట్యువల్ నోట్స్‌లో ఏపీ వెల్లడించింది. గుండ్రేవుల రిజర్వాయర్ నిర్మించాలని ఏళ్లుగా ఏపీలో డిమాండ్ ఉందని తెలిపింది.

**ఇచ్చంపల్లికి ఓకే.. ఇంట్రా లింకులకు నో**

గోదావరి%–%కావేరి అనుసంధాన ప్రాజెక్టులో భాగంగా గోదావరిపై ఇచ్చంపల్లి వద్ద బరాజ్ నిర్మించి నీటిని తరలించాలని ఎన్‌డబ్ల్యూడీఏ చేసిన ప్రతిపాదనులకు రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం సమ్మతి తెలిపింది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఈ ప్రతిపాదనలకు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేయడంతోపాటు ఇప్పటికే తాము చేపట్టిన సమ్మక్క బరాజ్ నుంచి నీటిని తరలించాలని డిమాండ్ చేసింది. తాజాగా ప్రభుత్వ వాదనలో మార్పు వచ్చిన నేపథ్యంలో ఇచ్చంపల్లి వద్ద బరాజ్ నిర్మాణానికి ఈ నెల 22న జరగనున్న ఎన్‌డబ్ల్యూడీఏ సంప్రదింపుల సమావేశంలో సమ్మతి తెలపాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. ఈ నెల 27న ఢిల్లీలో ఎన్‌డబ్ల్యూడీఏ పాలకమండలి సమావేశం సైతం జరగనుంది. ఈ రెండు సమావేశాల్లో ఇచ్చంపల్లి వద్ద బరాజ్ నిర్మాణానికి సమ్మతి తెలపడంతోపాటు ఏపీ ప్రభుత్వం ప్రతిపాదించిన నాలుగు ఇంట్రా లింక్ ప్రాజెక్టులను తీవ్రంగా వ్యతిరేకించాలని తెలంగాణ నిర్ణయించింది. వారం రోజుల వ్యవధిలో ఎన్‌డబ్ల్యూడీఏ నదులు అనుసంధానంపై రెండు కీలక సమావేశాలు నిర్వహించనుండడంతో ఈ మేరకు తమ వాదనలు వినిపించేందుకు రాష్ట్ర నీటిపారుదల శాఖ ముమ్మర కసరత్తు చేస్తోంది.

# వారి సభ్యత్వాలు రద్దు!

-మొదటిపేజీ తరువాయి

విక్రమ్‌నాథ్, జస్టిస్ సందీప్ మెహతాలతో కూడిన ద్విసభ్య ధర్మాసనం బుధవారం మధ్యంతర తీర్పు ఇచ్చింది. వారు ఎమ్మెల్సీలుగా మండలిలో తిరిగి ప్రవేశించాలంటే మళ్లీ సిఫారసు చేయబడాలని జస్టిస్ విక్రమ్‌నాథ్ స్పష్టం చేశారు. ఎమ్మెల్సీ స్థానాలు ఖాళీగా ఉండకూడదనే వాదనను తిరస్కరిస్తూ, ‘అప్పట్లో పిటిషనర్ల పేర్లు తిరస్కరించినప్పుడు కూడా ఎమ్మెల్సీ స్థానాలు ఖాళీగానే ఉన్నాయి..’ అని ఆయన వ్యాఖ్యానించారు. అనంతరం ధర్మాసనం తదుపరి విచారణను సెప్టెంబర్ 17వ తేదీకి వాయిదా వేసింది.

**సిఫారసులు.. తిరస్కరణ.. సిఫారసులు**

2023 జూలైలో అప్పటి సీఎం కె.చంద్రశేఖర్‌రావు నేతృత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం, దాసోజు శ్రవణ్‌కుమార్, కుర్ర సత్యనారాయణల పేర్లను గవర్నర్ కోటా ఎమ్మెల్సీ స్థానాలకు సిఫారసు చేసింది. అయితే సెప్టెంబర్‌లో అప్పటి గవర్నర్ తమిళిసై సౌందరరాజన్.. వారికి రాజకీయ నేపథ్యం ఉండటాన్ని ప్రస్తావించడంతో పాటు, రాజ్యాంగంలోని ఆర్టికల్ 171(5)కు అనుగుణంగా వారి నియామకాలు లేవని పేర్కొంటూ వారి నామినేషన్లను తిరస్కరించారు. కాగా 2023 చివర్లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 2024 జనవరిలో ప్రొఫెసర్ కోదండరాం, జర్నలిస్టు అమేర్ అలీ ఖాన్‌లను గవర్నర్ కోటా ఎమ్మెల్సీలుగా నామినేట్ చేసింది. ఈ నామినేషన్లతో పాటు, గవర్నర్ తమ నామినేషన్లను తిరస్కరించడాన్ని దాసోజు, కుర్ర హైకోర్టులో సవాలు చేశారు. ఈ నేపథ్యంలో 2024 మార్చిలో హైకోర్టు.. గవర్నర్ తిరస్కరణను రద్దు చేయడంతో పాటు కొత్త నామినేషన్లను కూడా కొట్టివేసింది. గవర్నర్ మంత్రివర్గ సలహా మేరకే వ్యవహరించాలని, సవరణలు కోరే హక్కు మాత్రమే ఉందని కోర్టు స్పష్టం చేసింది. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం హైకోర్టు తీర్పుపై సుప్రీంకోర్టుకు వెళ్లగా, 2024 ఆగస్టు 14న ధర్మాసనం హైకోర్టు ఉత్తర్వుపై స్టే ఇచ్చింది. కోదండరాం, అమేర్ అలీ ఖాన్‌లు ఎమ్మెల్సీలుగా ప్రమాణం చేసుకోవడానికి అనుమతించింది. అయితే వారి నామినేషన్లు తుది తీర్పుకు లోబడి ఉంటాయని తెలిపింది. తాజాగా బుధవారం జరిగిన వాదనల అనంతరం మధ్యంతర ఉత్తర్వును సవరించింది. మధ్యంతర ఉత్తర్వు ఆధారంగా తీసుకున్న అన్ని చర్యలు, అందులో ప్రమాణ స్వీకారాలు కూడా రద్దు అవుతాయని స్పష్టం చేసింది. ఇకపై ఆ రెండు ఎమ్మెల్సీ స్థానాల కోసం జరిగే ఏ కొత్త నామినేషన్లు అయినా, సెప్టెంబర్ 17న జరిగే విచారణ తర్వాత వచ్చే తుది తీర్పుపైనే ఆధారపడి ఉంటాయని తెలిపింది. కాగా గవర్నర్ తరఫున వాదించిన అటార్నీ జనరల్ ఆర్. వెంకటరమణి, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన సిఫారసు మేరకే గవర్నర్ ఆమోదం తెలిపారని వాదించారు. పిటిషనర్లు తమ నామినేషన్ల అమలును కాదు, గవర్నర్ తిరస్కరణను సవాలు చేస్తున్నారని పేర్కొన్నారు. గవర్నర్ పూర్తిగా రాజ్యాంగపరమైన విధానాన్నే అనుసరించారని చెప్పారు. పిటిషనర్ల తరఫున న్యాయవాది రంజిత్‌కుమార్ వాదించారు. గవర్నర్.. ‘హైకోర్టుకు నేనుజవాబు చెప్పాల్సిన అవసరం లేదు..’ అని చెప్పారని తెలియజేయగా, ‘చాలా దురదృష్టకరం’ అని జస్టిస్ విక్రమ్‌నాథ్ వ్యాఖ్యానించారు.

## నెలాఖరులోగా ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవం

-మొదటిపేజీ తరువాయి

ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల నమూనాలను సీఎం పరిశీలించారు. ప్రతి కార్యాలయంలో పార్కింగ్, క్యాంటీన్, ఇతర మౌలిక వసతులు ఉండాలని, కార్యాలయాలు ప్రజలకు స్నేహపూర్వక వాతావరణంలో సౌకర్యవంతంగా ఉండేలా చూడాలని సూచించారు. హైదరాబాద్‌లో హౌసింగ్ బోర్డుతో జాయింట్ వెంచర్‌గా ఉన్న ప్రాజెక్టుల్లోని సమస్యలను త్వరగా పరిష్కరించాలన్నారు. సమీక్షలో రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీఎం ముఖ్య కార్యదర్శులు వి.శేషాద్రి, కేఎస్ శ్రీనివాసరాజు, సీఎం కార్యదర్శి మాణిక్ రాజ్, సీసీఎల్ఏ, రెవెన్యూ శాఖ కార్యదర్శి డీఎస్ లోకేశ్ కుమార్, రిజిస్ట్రేషన్లు, స్టాంపుల ప్రత్యేక కార్యదర్శి రాజీవ్ గాంధీ హనుమంతు, గృహ నిర్మాణ శాఖ ప్రత్యేక కార్యదర్శి వీపీ గౌతమ్ పాల్గొన్నారు.

## ఎందుకంత దూకుడు?

-మొదటిపేజీ తరువాయి

వస్తుందని, కొందరు దీన్ని వాడుకుని ప్రజాధనాన్ని వృథా చేస్తున్నారని పేర్కొంది. చెరువులు, ప్రభుత్వ భూముల రక్షణ పేరుతో ప్రజలను అవస్థలకు గురిచేయడం, హడావుడి చేయడం ఎందుకని ప్రశ్నించింది. సరిహద్దుల్లో యుద్ధానికి వెళ్తున్నట్లు వాహనాలకు ఆ రంగులేంటని అడిగింది. ఇలానే చట్టవిరుద్ధంగా, కోర్టు ఆదేశాలను ఉల్లంఘిస్తూ వ్యవహరిస్తే కోర్టుకు రప్పించి.. కఠిన శిక్షలు విధించడానికి వెనుకాడబోమని తేల్చిచెప్పింది. తన భూమిలో హైడ్రా చట్టవిరుద్ధంగా జోక్యం చేసుకుంటోందంటూ జూబ్లీహిల్స్‌కు చెందిన ఎస్.వెంకటేశ్వర్‌రావు ఏప్రిల్ 23న హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఇదే అంశంపై మరో ఇద్దరు పిటిషన్లు వేశారు. మొత్తంగా 6 ఎకరాల భూమి తమ్మిడికుంట చెరువు ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్ పరిధిలో ఉందంటూ హైడ్రా ఆక్రమించుకునే ప్రయత్నం చేస్తోందన్నారు.


**ఎఫ్‌టీఎల్ నిర్ధారించారా?**

హైకోర్టు ఏప్రిల్ 23న ఇచ్చిన స్టేటస్‌కో ఉత్తర్వులను ఉల్లంఘిస్తూ హైడ్రా తమ భూమిలో జోక్యం చేసుకునేందుకు యత్నిస్తోందని జూన్ 11న వెంకటేశ్వర్‌రావుతోపాటు మరో ఇద్దరు ధిక్కరణ పిటిషన్లు వేశారు. వీటిపై బుధ వారం జస్టిస్ బి.విజయ్‌సేన్‌రెడ్డి ధర్మా సనం విచారణ చేపట్టింది. పిటిషనర్ తరఫున న్యాయవాది తరుణ్ జి.రెడ్డి వాదనలు వినిపిస్తూ.. కోర్టు స్టేటస్‌కో ఆదేశాలు ఇచ్చినా హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ లెక్కచేయలేదని, తమ్మిడికుంట ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్‌ను నిర్ధారించకుండానే దూకుడుగా వ్యవహరిస్తున్నారని చెప్పారు. వాదన లు విన్న న్యాయమూర్తి.. హైడ్రా కమిషనర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాల్సిన అధికారులు.. హడావుడి నిర్ణయాలతో ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తు న్నారన్నారు. తాము నిలుపుదల ఆదేశాలు ఇవ్వని చెరువులున్న ప్రాంతాల్లో మునకపై ఏ చర్యలు తీసుకున్నారని, ఎఫ్‌టీఎల్‌పై ఇప్పటివరకు విధాన పరమైన నిర్ణయం తీసుకున్నారా అని నిలదీశారు. అనంతరం విచారణను సోమవారానికి వాయిదా వేశారు.

## జలాశయాలన్నీ నింపండి

**మంత్రి ఉత్తమ్‌కు హరీశ్‌రావు లేఖ**

సిద్దిపేట



సాగునీరు కోసం రైతులు ఎదురుచూస్తున్నారని, ఆలస్యం చేయకుండా కాళేశ్వరం మోటార్లు ఆన్ చేసి జలాశయాలన్నీ నింపాలని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి బుధవారం రైతుల పక్షాన మాజీ మంత్రి హరీశ్‌రావు లేఖ రాశారు. జలాశయాల్లో సకాలంలో నీటిని నింపకపోవడంతో రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారని అందులో పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు పరిధిలో ఉన్న మిడ్‌మానేరు, అన్నపూర్ణ, రంగనాయకసాగర్, మల్లన్నసాగర్, కొండపోచమ్మసాగర్, బస్వాపూర్ జలాశయాలను నింపాలని కోరారు. సుమారు 5 లక్షల ఎకరాల ఆయకట్టు పరిధిలోని రైతుల ప్రయోజనాల దృష్ట్యా కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా ప్యాకేజీ–6 వద్ద గల మోటార్లను ఆన్‌చేసి నీరు పంపింగ్ చేయాలని విజ్ఞప్తి చేశారు. శ్రీపాద ఎల్లంపల్లి రిజర్వాయర్ పూర్తి నీటి సామర్థ్యం 20 టీఎంసీలు కాగా, ప్రస్తుతం 14 టీఎంసీల నీటి లభ్యత ఉందని, శ్రీరాంసాగర్‌లో ప్రస్తుతం 40 టీఎంసీల నీరు ఉందన్నారు. ఈ విషయాలను దృష్టిలో ఉంచుకుని నీటిని విడుదల చేయాలన్నారు.

# గతంతో పోలిస్తే 'ఓటర్-ఫ్రెండ్లీ'నే కదా!

**ఇంటర్నెట్ డెస్క్:** బిహార్ ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ వివాదంపై సుప్రీం కోర్టు మరోసారి కీలక వ్యాఖ్యలు చేసింది. గతంలో ఏడు ధ్రువీకరణ పత్రాల కంటే ప్రస్తుతం 11 పత్రాలను అనుమతించడం ఓటరుకు ప్రయోజకరంగానే ఉందని వ్యాఖ్యానించింది. ఎస్ఐఆర్‌ను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై విచారణ కొనసాగించిన జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మల్య బాగ్చీ ధర్మాసనం ఆధార్ మినహా అనేక డాక్యుమెంట్లను పరిగణనలోకి తీసుకోవడాన్ని గుర్తుచేసింది. "గతంలో రాష్ట్రంలో నిర్వహించిన సమ్మరీ రివిజన్‌లో ఏడు ధ్రువపత్రాలను మాత్రమే అనుమతించారు. ఎస్ఐఆర్‌లో మాత్రం 11 డాక్యుమెంట్లను అనుమతించడం చూస్తుంటే ఓటరు అనుకూలంగానే కనిపిస్తోంది. ఆధార్ అనుమతించడం లేదనే పిటిషనర్ల వాదనను అర్థం చేసుకున్నప్పటికీ అనేక డాక్యుమెంట్లను వాస్తవానికి పరిగణనలోకి



తీసుకుంటున్నారు" అని సుప్రీం ధర్మాసనం పేర్కొంది. దీనితో పిటిషనర్ తరఫు న్యాయవాది అభిషేక్ సింఘ్వీ విభేదించారు. ధ్రువపత్రాల సంఖ్య ఎక్కువగా ఉన్నప్పటికీ అవి అందరికీ అందుబాటులో లేవన్నారు. ఇందుకు పాస్‌పోర్టును ఉదహరించిన ఆయన.. రాష్ట్రంలో కేవలం ఒకటి, రెండు శాతం మంది దగ్గర మాత్రమే ఇవి ఉన్నాయన్నారు. ఇందుకు ధర్మాసనం స్పందిస్తూ.. రాష్ట్రంలో 36లక్షల మంది పాస్‌పోర్టు కలిగి ఉన్నారని, ఇది మంచి సంఖ్య మాదిరిగానే కనిపిస్తోందని అభిప్రాయపడింది. ఆయా ప్రభుత్వ విభాగాల నుంచి ఫీడ్‌బ్యాక్ తీసుకున్న తర్వాతే ధ్రువపత్రాల జాబితా రూపొందిస్తారని జస్టిస్ జోయ్‌మల్య బాగ్చీ పేర్కొన్నారు.

ఇదే అంశంపై ఆగస్టు 12న వాదనలు విన్న సుప్రీం ధర్మాసనం.. పౌరసత్వానికి సాక్ష్యాలుగా ఆధార్, ఓటరు ఐడీ కార్డులను పరిగణనలోకి తీసుకోలేమన్న ఈసీ వాదనలతో ఏకీభవించింది. వీటిని బలపరిచే మరికొన్ని పత్రాలూ ఉండాలని.. అయితే, దీనిని స్వతంత్రంగా పరిశీలించాల్సిన అవసరముందని అభిప్రాయపడింది. ఎన్నికల సంఘానికి ఈ అధికారం ఉందా అన్న అంశాన్ని మొదటగా నిర్ణయించాలని పేర్కొంది.

# నాడు సోనియా పేరు ఓటరు లిస్టులో ఎలా చేరింది? రాహుల్‌కు బీజేపీ కౌంటర్

**న్యూఢిల్లీ:** లోక్‌సభలో ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ ఎన్నికల సంఘం (ఈసీ) చేపట్టిన ఎన్నికల జాబితాల స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్)పై పలు ప్రశ్నలు లేవనెత్తుతుండగా, భారతీయ జనతా పార్టీ (బీజేపీ)దీనికి కౌంటర్ వేసింది. రాహుల్ తల్లి, కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ భారత పౌరురాలు కావడానికి ముందే ఓటర్ల జాబితాలో ఆమె పేరును ఎలా చేర్చారని ప్రశ్నించింది. భారత ఓటర్ల జాబితా విషయంలో నాడు సోనియా గాంధీ చేసిన ప్రయత్నం ఎన్నికల చట్టాన్ని ఉల్లంఘించినట్లు స్పష్టమవుతోంది. అందుకే అనర్హులు, అక్రమ ఓటర్లను క్రమబద్ధీకరించడంపై రాహుల్‌కున్న వ్యతిరేకత ఇప్పుడు బయటపడుతోందంటూ బీజేపీ ఐటీ సెల్ చీఫ్ అమిత్ మాల్వియా 'ఎక్స్' పోస్టులో పేర్కొన్నారు. సోనియా గాంధీ పేరు తొలుత 1980లో ఓటర్ల జాబితాలో కనిపించింది . ఆమె భారతీయ పౌరురాలు కావడానికి మూడేళ్ల ముందే ఇది జరిగింది. అప్పటికి ఆమె ఇటాలియన్ పౌరసత్వాన్ని కలిగివున్నారు. ఆ సమయంలో గాంధీ కుటుంబం సఫ్దర్‌జంగ్ రోడ్డులోని నాటి ప్రధాని ఇందిర అధికారిక నివాసంలో ఉండేది. ఆ చిరునామాలో నమోదు చేసుకున్న ఓటర్లుగా ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ, సంజయ్ గాంధీ,మేనకా గాంధీ పేర్లున్నాయి. 1980లో న్యూఢిల్లీ పార్లమెంటరీ నియోజకవర్గం ఓటర్ల జాబితాను సవరించారు. ఈ సవరణ సమయంలో, సోనియా గాంధీ పేరు పోలింగ్



స్టేషన్ 145లో సీరియల్ నంబర్ 388లో జతచేశారు. అయితే ఆమె పౌరసత్వం విషయంలో పలువురి నుంచి వ్యతిరేకత వచ్చిన దరిమిలా ఆమె పేరు జాబితా నుండి తొలగించారు. 1983లో జరిగిన ఓటర్ల జాబితాల సవరణలో, సోనియా గాంధీ పేరు పోలింగ్ స్టేషన్ 140లోని సీరియల్ నంబర్ 236లో నమోదయ్యింది. ఇది 1983 జనవరి ఒకటిన జరిగింది. ఆమెకు 1983 ఏప్రిల్ 30న భారత పౌరసత్వం లభించిందని మాల్వియా తెలిపారు. భారత పౌరసత్వం లేకుండానే సోనియా గాంధీ పేరు రెండుసార్లు ఓటర్ల జాబితాలోకి ప్రవేశించిందని ఆయన ఆరోపించారు.

# అమితాబ్ పరువు తీస్తోంది.. సిగ్గులేని మనిషి : జయపై కంగన ఫైర్

సమాజ్‌వాదీ పార్టీ , రాజ్యసభ ఎంపీ జయాబచ్చన్‌పై హిమాచల్ ప్రదేశ్‌లోని మండికి చెందిన బీజేపీ ఎంపి కంగనా రనౌత్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీలోని కాన్స్టిట్యూషన్ క్లబ్‌లో తనతో సెల్ఫీ తీసుకోవడానికి ప్రయత్నించిన వ్యక్తిని బచ్చన్ తోసేస్తున్న వీడియో వైరల్ అయిన నేపథ్యంలో కంగనా ఆమెపై తీవ్ర విమర్శలు చేసింది. ఇన్‌స్టాగ్రామ్ స్టోరీస్‌లో జయాబచ్చన్ వీడియోను షేర్ చేస్తూ ఇలా కామెంట్ చేసింది. "అత్యంత చెడిపోయిన, విశేషాధికారం కలిగిన మహిళ" అని అంటూ విమర్శలు గుప్పించింది. అంతేకాదు భర్త అమితాబ్ బచ్చన్ మర్యాదను మంట గలుపుతోందంటూ వ్యాఖ్యానించింది. "ఆమె అమితాబ్ బచ్చన్ భార్య కాబట్టి ప్రజలు ఆమె కోపతాపాలను/అర్థంలేని తనాన్ని సహించారు. సమాజ్‌వాదీ పార్టి కోడిపుంజులా పందెంకోడిలా, ప్రవర్తిస్తోందంటూ ఎద్దేవా చేస్తే, ఎంత అవమానం, సిగ్గుచేటు" అని కంగనా మండిపడింది. ప్రస్తుతం కంగనా వ్యాఖ్యాలు నెట్టింట చర్చకు దారి తీశాయి. గతంలో జయాబచ్చన ఇలాంటి విమర్శలొచ్చిన సందర్భంలో కంగనా వెనకేసుకొచ్చింది. నిజం చెప్పాలంటే..ఆమె కోపిష్టిమనిషే కానీ అదే సమయంలో ఆమె గొప్ప వ్యక్తి అంటూ జయాను తెగ పొగిడేసింది. 1970లలో ఆమె సినీరంగంలో రాణించారని, సినీ పరిశ్రమలో అత్యంత గౌరవప్రదమైన మహిళల్లో ఒకరు అంటూ జయను కంగనా ప్రశంసించింది. సెల్ఫీ కోసం ఆశతో వచ్చిన అభిమానిని తోసేసి ఏం



చేస్తున్నావ్ (క్యా కర్ రహే హై ఆప్?) అంటూ ఆగ్రహం? వ్యక్తం చేసి పక్కకు నెట్టేశారు.దీంతో సదరు వ్యక్తి సారీ చెప్పారు. ఈ అనూహ్య పరిణామానికి అక్కడున్నవారంతా హతాశులైన సంగతి తెలిసిందే. ఈ ఘటనకు సంబంధించిన వీడియో నెట్టింట్ హల్‌చల్ చేసింది. సింపుల్‌గా సెల్ఫీ వద్దు అంటే సరిపోయేది.. కానీ అతణ్ణి చేత్తో నెట్టివేయడం దారుణం అంటున్నారు. కొంతమంది యాటిట్యూడ్ అంటూ జయాబచ్చన్‌ను విమర్శించగా, మరి కొందరు జయ ప్రవర్తనను సమర్థించారు కూడా.

# 20 ఏళ్లకే దేశానికి అధ్యక్షుడు..! కట్‌చేస్తే..

నిండా 25 ఏళ్లు లేవు కానీ ఓ దేశానికి అధ్యక్షుడిగా పాలిస్తున్నాడు . అది కూడా స్వయం ప్రకటిత దేశం. ఆ దేశానికి స్వంతంగా జెండా, కేబినేట్, స్వంత కరెన్సీ కూడా ఉంది. ఇదంతా ఎక్కడ..? అంత చిన్న వయసులోనే అధ్యకుడైన ఆ టీనేజర్ ఎవరు అంటే..?.. స్వయం ప్రకటిత దేశానికి అధ్యుడిగా ఉన్న ఆ వ్యక్తి డేనియల్ జాక్సన్. బ్రిటన్‌కి చెందినవాడు, ఆస్ట్రేలియా మూలాలు ఉన్న వ్యక్తి. ఆ దేశం పేరు ఫ్రీ రిపబ్లిక్ ఆఫ్ వెర్డిస్ అత్యంత ఆసక్తికర విషయం ఏంటంటే 18 ఏళ్ల వయసులోనే సొంతంగా ఓ దేశాన్ని క్రియేట్ చేసి తానే అధ్యక్షుడిగా ఉండాలని కలలు కనేవాడట. అలా క్రొయేషియా, సెర్బియా దేశాల మధ్య ఉన్న వివాదాస్పద భూమిని తన రాజ్యంగా ఎంచుకుని స్వయం ప్రకటిత దేశంగా మార్చాడు. వృత్తి రీత్యా డిజిటల్ డిజైనర్, గేమింగ్ ఫ్లాట్‌ఫామ్ రోబ్లాక్స్‌లో వర్చువల్ ప్రపంచాన్ని సృష్టించి వేతనం పొందేవాడు. అలాంటి ఈ వ్యక్తి ఈ వెర్రీ ఆలోచనతో మే 30, 2019న ఆ రెండు దేశాల మధ్య ఉండే వెర్రిస్ అనే ఈ వివాదాస్పద భూమిని స్వతంత్ర రిపబ్లిక్ దేశంగా ప్రకటించాడు. డానుబే నది ఒడ్డున దాదాపు 125 ఏకరాల్లో ఈ దేశం ఉంది. ఈ దేశానికి స్వంత జెండా, కేబినేట్, స్వంత కరెన్సీతో సహా సుమారు 400 మంది రిజిస్టర్ పౌరులు కూడా ఉండటం విశేషం. ఈ చిన్న దేశాన్ని స్థానికంగా 'పాకెట్ త్రీ' అని కూడా పిలుస్తారు.




ఊహకందని విధంగా నిర్బంధం, బహిష్కరణ..

హాయిగా అధ్యక్షుడి సాగిపోతున్న డేనియల్‌కి అక్టోబర్ 2023లో క్రొయేషియా దేశం నుంచి ఊహించని షాక్ తగిలింది. ఆ చిన్న దేశంలోని ఉంటున్న కొందరు స్థిరనివాసులను, ఆ దేశ అధ్యక్షుడిగా చెప్పుకునే డేనియల్‌ని క్రొయేషియా పోలీసులు అదుపులోకి తీసుకుని అరెస్టు చేశారు. ఆ తర్వాత అతడిని దేశం నుంచి బహిష్కరించారు. ఇంత జరిగినా డేనియల్ తన చిన్న దేశాన్ని రిమోట్‌గా నడుపుతూనే ఉన్నాడు. క్రొయేషియా తనను జాతీయ భద్రతకు ముప్పు అని చెప్పి.. బహిష్కరించారని చెబుతున్నాడు డేనియల్. అంతేగాదు తాను ఏదోలా క్రోయేషియా దేశంతో శాంతియుతంగా ఒప్పందం చేసుకుని..ఈ చిన్న దేశాన్ని అధికారికంగా ప్రకటించేలా చేస్తానని నమ్మకంగా చెబుతున్నాడు. ఆ చర్చలు సఫలమై తన దేశం అధికారికంగా ప్రకటించబడిన వెంటనే తాను అధికారం నుంచి తప్పుకుంటానని కూడా అంటున్నాడు. తానొక సాధారణ పౌరుడిగానే ఉంటానని చెబుతున్నాడు. అదీగాక ఇది తాను సృష్టించిన దేశమే కాబట్టి దీన్ని చూసి గర్విస్తుంటానని, తనకు అదే చాలని గొప్పగా చెబుతున్నాడు డేనియల్.

ఈ చిన్న దేశంలో పౌరసత్వం కోసం..

ఇక డేనియల్ సృష్టించిన ఈ దేశానికి పౌరుడిగా మారాలంటే..వైద్యం లేదా పోలీసింగ్ అనుభవం వంటి నైపుణ్యాలు ఉంటే చాలట. దెబ్బకు సులభంగా ఆ దేశ పౌరసత్వం లభించేస్తుందట. అలాగే తమ దేశానికి చేరుకోవడానికి ఏకైక మార్గం క్రొయేషియా నగరం ఒసిజెక్ నుంచి పడవ మార్గం ద్వారా చేరుకోవాలట.

## ఇకపై ఒక్కరోజులోనే వీసా జారీ



న్యూఢిల్లీ

వీసా జారీ చేయడానికి ప్రస్తుతం కొన్ని వారాల సమయం పడుతోంది. ఇకపై అన్ని పత్రాలు సమర్పిస్తే ఒక్క రోజులోనే వీసాను పొందేందుకు కేంద్ర ప్రభుత్వం నిబంధనల్లో వెసులుబాటు తీసుకొచ్చింది. అక్రమ వలసదారులు, గడువుతీరినా దేశంలోనే ఉండే విదేశీయులపై పర్యవేక్షణను మరింత బలోపేతం చేసేందుకు డిస్ట్రిక్ట్ పోలీస్ మాడ్యూల్ (డీపీఎం), ఫారినర్స్ ఐడెంటిఫికేషన్ పోర్టల్ (ఎఫ్ఐపి) అనే రెండు కొత్త పోర్టల్స్‌ను ప్రారంభించింది. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ బుధవారం ఢిల్లీలోని నార్త్ బ్లాక్‌లో విదేశీ విభాగ ఉన్నతాధికారులతో సమీక్షించారు. ఈ సమావేశంలో వీసా విధానాల సరళతరం, ఇమ్మిగ్రేషన్ చెక్‌పోస్టుల ఆధునీకరణ వంటి అంశాలపై చర్చించారు. 2024లో జారీ చేసిన మొత్తం వీసాలలో ఈ-వీసాల వాటా 65.15 శాతం. వీసా విధానాల సులభతరం వల్ల వీసా జారీ సగటు సమయం కొన్ని వారాల నుంచి ఒక రోజులోపు తగ్గినట్టు కేంద్రమంత్రికి ఆధికారులు తెలిపారు. అధికారుల పనితీరును అభినందించిన బండి సంజయ్.. వీసా, ఇమ్మిగ్రేషన్ విషయంలో ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని సూచించారు. కేంద్రం తీసుకున్న నిర్ణయాలు, అభివృద్ధి కార్యక్రమాలను క్షేత్ర స్థాయిలో సాధారణ ప్రజలకు చేరవేయాలని ఆదేశించారు. ఇమ్మిగ్రేషన్ చెక్‌పోస్టు (ఐసీపీ)ల ఆధునీకరణలో భాగంగా ఆటోమేటెడ్ ట్రావెల్ డాక్యుమెంట్ స్కానింగ్, బయోమెట్రిక్ నమోదు సదుపాయాలను కల్పించినట్టు అధికారులు పేర్కొన్నారు. ఢిల్లీ, ముంబై, చెన్నై, కోల్‌కతా, బెంగళూరు, హైదరాబాద్, కొచ్చి, అహ్మదాబాద్‌లలో ఫాస్ట్%-%ట్రాక్ ఇమ్మిగ్రేషన్ ట్రస్టెడ్ ట్రావెలర్ ప్రోగ్రాం (ఎఫ్‌టీఐ%-%టీటీపీ) అమలు చేస్తున్నట్టు అధికారులు చెప్పారు.

## ఛత్తీస్‌గఢ్‌లో ఎన్‌కౌంటర్

దుమ్ముగూడెం

చత్తీసగఢ్ రాష్ట్రం మోహ్లా-మన్పూర్-అంబర్గ్ చౌక్ జిల్లా మదన్‌వాడ పోలీసస్టేషన్ పరిధిలోని అటవీప్రాంతంలో బుధవారం పోలీసులు, మావోయిస్టుల మధ్య జరిగిన ఎదురుకాల్పుల్లో ఇద్దరు మావోయిస్టు అగ్రనేతలు మృతిచెందారు. వీరిని విజయ్‌రెడ్డి, లోకేష్ సలామిలుగా గుర్తించారు. వీరివురిపై రూ.35లక్షల రివార్డు ఉంది. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన విజయ్‌రెడ్డి స్పెషల్ జోనల్ కమిటీ సభ్యుడు కాగా, సలామి.. డివిజన్ కమిటీ సభ్యుడిగా వ్యవహరిస్తున్నారు. మావోయిస్టులు సంచరిస్తున్నారనే సమాచారం మేరకు బందాపహాడ్ కొండను నలువైపులా పోలీసు బలగాలు చుట్టుముట్టాయి. జోరు వర్షం పడుతుండగానే ఇరు వర్గాల మధ్య కాల్పులు జరిగాయి. ఈ విషయాన్ని మోహ్లా-మన్పూర్-అంబర్గ్ చౌక్ ఎస్పీ వైపీ సింగ్ ధ్రువీకరించారు.

## వారి నుంచి నాకు ముప్పు ఉండొచ్చు

ఇంటర్నెట్ డెస్క్

వి.డి.సావర్కర్‌ను ఉద్దేశిస్తూ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారంటూ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై పరువునష్టం కేసు నమోదైన విషయం తెలిసిందే. అయితే.. సావర్కర్, గాడ్సే భావజాలాన్ని అనుసరిస్తున్న వారి నుంచి తనకు ముప్పు పొంచి ఉండొచ్చని రాహుల్ పుణె కోర్టుకు తెలిపారు. ఈ నేపథ్యంలో తనకు అవసరమైన భద్రత అందించడం కేంద్రం బాధ్యత అని పేర్కొన్నారు. 2023లో లండన్ పర్యటన సమయంలో సావర్కర్‌ను ఉద్దేశిస్తూ రాహుల్ గాంధీ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ఈ క్రమంలో సావర్కర్ మునిమనవడు సాత్యకి సావర్కర్ ఆయనపై పరువునష్టం దావా దాఖలు చేశారు. ఈ కేసుకు సంబంధించి ప్రాథమిక ఆధారాలు ఉన్నట్లు పోలీసులు గతంలో తేల్చారు. దీనిపై పుణెలోని ప్రజాప్రతినిధుల కోర్టులో విచారణ ఇంకా ప్రారంభం కావాల్సి ఉంది. ఈ క్రమంలోనే రాహుల్ గాంధీ తరఫు న్యాయవాది కోర్టుకు తాజాగా ఓ అప్లికేషన్ సమర్పించారు. "తనకు నాథూరాం గాడ్సే, సావర్కర్ కుటుంబాలతో సంబంధం ఉందని సాత్యకి గతంలో వెల్లడించారు. ఈ నేపథ్యంలో ఆయన గత చరిత్రను దృష్టిలో పెట్టుకుని, ప్రస్తుత రాజకీయ వాతావరణాన్ని పరిగణనలోకి తీసుకుంటే.. సావర్కర్, గాడ్సే భావజాలానికి మద్దతు ఇచ్చే వ్యక్తుల నుంచి రాహుల్ గాంధీకి ముప్పు పొంచి ఉండే అవకాశాలను కొట్టిపారేయలేం. ఇటువంటి పరిస్థితుల్లో ఆయనకు రక్షణ కల్పించడం రాజ్యాంగబద్ధమైన బాధ్యత" అని అందులో పేర్కొన్నారు. విచారణను ఆలస్యం చేయాలనే ఉద్దేశంతోనే రాహుల్ గాంధీ ఈ అప్లికేషన్‌ను దాఖలు చేశారని సాత్యకి సావర్కర్ ఆరోపించారు. అందులో పేర్కొన్న వాస్తవాలకు, ప్రస్తుత కేసుతో ఎటువంటి సంబంధం లేదని మీడియాతో అన్నారు. ఇదిలా ఉండగా.. ఈ కేసులో రాహుల్ గాంధీకి కోర్టు ఇప్పటికే బెయిల్ మంజూరు చేసింది.

## 20 నుంచి ఐసెట్ కౌన్సెలింగ్

హైదరాబాద్



ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో ప్రవేశాలకు ఉద్దేశించిన ఐసెట్ కౌన్సెలింగ్ ప్రణాళికను తెలంగాణ ఉన్నత విద్యామండలి ప్రకటిచింది. ఈనెల 20 నుంచి మొదటి విడత కౌన్సెలింగ్ ప్రక్రియ ప్రారంభం కానుండగా, సెప్టెంబరు 2న జాబితా ప్రకటిస్తారు. అలాగే రెండో విడత కౌన్సెలింగ్ సెప్టెంబరు 8న ప్రారంభం కానుంది. అదేనెల 15న స్పాట్ అడ్మిషన్ నిర్వహిస్తామని ఉన్నత విద్యామండలి అధ్యక్షుడు ఆచార్య బాలకిష్టారెడ్డి తెలిపారు.

**20 నుంచి గ్రూప్-2 ధ్రువపత్రాల పరిశీలన**

గ్రూప్-2 రెండో విడత ధ్రువపత్రాల పరిశీలన తేదీలను తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ బుధవారం విడుదల చేసింది. ఈనెల 20 నుంచి 23 వరకు తెలుగు విశ్వవిద్యాలయంలో పరిశీలన ఉంటుందని టీజీపీఎస్సీ కార్యదర్శి ప్రియాంక ఆలా తెలిపారు. ధ్రువపత్రాల పరిశీలనకు సంబంధించిన పూర్తి వివరాలను అధికారిక వెబ్‌సైట్లో పెట్టామన్నారు. అలాగే, అభ్యర్థులు వెబ్ ఆప్షన్లను ఈనెల 18 నుంచి 25 వరకు అధికారిక వెబ్‌సైట్ ద్వారా ఇవ్వాలని ఆమె బుధవారం ఒక ప్రకటనలో కోరారు.


# సంపాదకీయం

## పొదుపుకు పిసినారితనానికి తేడా!

ధనం మూలం ఇదం జగత్ - ప్రపంచం ధనంతోనే నడుస్తుంది. డబ్బు ఎవరికీ చేదు కాదు. ధనమేరా అన్నిటికీ మూలం. ధనం విలువ తెలుసుకొనుట మానవ ధర్మం. డిజిటల్ యుగంలో ఆర్థిక వనరులే అన్నింటినీ శాసిస్తున్నాయి. నేటి మానవ బంధాలన్నీ వాణిజ్య బంధాలుగా మారాయి. డబ్బు సంపాదించడం ఒక ఎత్తు, సంపాదించిన డబ్బును వినియోగించడం మరో ఎత్తు. ఎంత సంపాదించామన్నదాని కన్న ఎంత ఆదా చేస్తున్నామన్నది ముఖ్యమని మన జీవిత అనుభవాలు స్పష్టం చేస్తున్నాయి. ఆర్థిక క్రమశిక్షణ కొరవడిన కుటుంబాలు బజారున పడడం చూస్తున్నాం. ఆదాయాన్ని క్రమ ప్రణాళికతో ఖర్చు చేయడం వల్ల ఆ వ్యక్తితో పాటు కుటుంబం కూడా సుఖ సంతోషాలతో, ధైర్యంగా జీవనయానం కొనసాగిస్తారు. అనాలోచితంగా, విచ్చలవిడిగా ఖర్చు చేసిన వారు ఎంత సంపాదించినా ప్రయోజనం శూన్యమే. నేటి ఆదాయం రేపటికి పునాది కావాలి. ఆర్థిక క్రమశిక్షణ చిన్నతనం నుంచే అలవాటు కావాలి. ఉన్నత విద్యావంతుల్లో కూడా ఆర్థిక నిరక్షరాస్యత కనిపిస్తున్నది. ఆర్థిక అవగాహన లేమితో కుటుంబాలు అశాంతి నెలవులుగా మారుతున్నాయి. నేటి పిల్లలు, యువతలో ఆర్థిక నిరక్షరాస్యత రాజ్యమేలుతున్నది. ఎంత సంపాదించామన్నది ముఖ్యం కాదని, ఆదాయంలో ఎంత పొదుపు చేశామన్నదే ప్రధానమని మరిచిన ఏఐ ప్రపంచంలో మనం ఉన్నాం. నేటి పిల్లల నుంచి కురువృద్ధుల వరకు అందరికీ ఆర్థిక అక్షరాస్యత కల్పించటానికి ప్రతి ఏట 14 ఆగష్టున "జాతీయ ఆర్థిక అవగాహన దినం" లేదా "నేషనల్ ఫైనాన్సియల్ అవేర్నెస్ డే" పాటించడం జరుగుతోంది. మన విద్యా వ్యవస్థలో కూడా ఆర్థిక అక్షరాస్యతను బోధించడం లేదు. చిన్న పిల్లలకు పాకెట్ మనీ ఇచ్చినపుడు వారు 'గల్ల గురిగి'లో వేసి దాచుకోవడం మనకు తెలుసు. అదే అలవాటు క్రమంగా ఆర్థిక క్రమశిక్షణకు పునాదిగా మారుతుంది. చిన్నతనంలోనే విచ్చలవిడిగా ఖర్చు చేయడం అలవాటు అయితే రేపటివారి భవిత అంధకారంలోకి జారిపోవడం ఖాయమని తెలుసుకోవాలి. పిల్లాడి స్థాయిలో అలవాటు అయిన ఆర్థిక క్రమశిక్షణ రేపటి కుటుంబ శాంతికి పునాదిగా మారుతుంది. జాతీయ ఆర్థిక అవగాహన దినం వేదికగా వేతనం పొందడం, పొదుపు చేయడం, ఆర్థిక ప్రణాళికలు వేయడం, కనీస ఖర్చులు చేయడం, తప్పని పరిస్థితుల్లో అప్పు చేయడం, ఆస్తులను పెట్టుకోవడం లేదా కాపాడుకోవడం లాంటి అంశాలను అవగాహన కలిగించాలి. మన నెలసరి ఆదాయంలో కొంత కుటుంబ ఖర్చులకు, కొంత పిల్లల చదువులకు, కొంత అత్యవసర సామాజిక ఖర్చులకు వెచ్చించిన పిదప తప్పనిసరిగా కొంత డబ్బును పొదుపు లేదా ఆదా చేయడం అలవాటుగా మారాలి. నేడు పొదుపు చేసిన ధనం రేపటి ఊహించని అత్యవసర సమయాల్లో మనల్ని ఆదుకుంటుంది. పొదుపు చేసిన డబ్బును సరైన పద్ధతిలో పెట్టుబడి పెడుతూ, మన ఆస్తిని పెంచుకోవచ్చు. ఉద్యోగ నిర్వహణలో నైపుణ్యాలు ఉన్నట్లే, మన ఆదాయాన్ని సరైన పద్ధతిలో ఖర్చు చేసే ఆర్థిక నైపుణ్యాలను కూడా నేర్చుకోవాలి. చిరిగిన బట్టలు వేసుకోవడం, తెగిన చెప్పును తిరిగి తిరిగి వాడడం, సనీస అవసరాలకు ఖర్చు చేయకపోవడం, తింటే ఖర్చు అవుతుందని కాలే కడుపుతో పడుకోవడం లాంటివని పిసినారి గుణాలుగా భావిస్తాం. విలాసాలను కూడా కనీస అవసరాలు అనుకుంటూ, గోరుతో పోయే దానిని గొడ్డలి దాకా తెచ్చుకున్నట్లు, తక్కువ ఖర్చుతో జరిగే పనికి అనేక రెట్లు అధికంగా ధనాన్ని నీటి వలె ఖర్చు చేయడం వల్ల భవిష్యత్తు చిక్కుల్లో పడుతుంది, రుణ విష వలయంలోకి నెట్టి వేస్తుంది. డబ్బు ఉన్నపుడు ఎగిరి పడడం, లేనప్పుడు కుంగి పోవడం ధీరత్వం కాదు. అప్పులు చేయడం, ఆర్థిక చిక్కులతో ఆత్మహత్య చేసుకోవడం వీరత్వం కాదు. ప్రాధాన్యాలను మరిచి విచక్షణారహితంగా ఖర్చు చేయవద్దు. కనీస అవసరాలకు, విలాసాలకు మధ్య వ్యత్యాసం తెలుసుకోవాలి. మన పిల్లలకు పాఠశాల స్థాయి నుంచి కంప్యూటర్ లిటరసీ నేర్పిలట్లే, ఆ చిన్నారులకు ఫైనాన్సియల్ లిటరసీ కూడా నేర్పాలి. ఆకర్షణీయ వేతనం అందించిన విద్యకు సరి సమానంగా ఆదాయాన్ని ఖర్చు చేసే ఆర్థిక అక్షరాస్యత కూడా అవసరమని తెలుసుకోవాలి. చాప ఉన్నంత వరకే కాళ్లు చాపుకున్నట్లు, ఆదాయ పరిమితులను గమనించి ఖర్చులను కుదించుకోవాలి. అనారోగ్యాలు, ప్రమాదాలు చెప్పి రావు కాబట్టి రేపటి అత్యవసరాలను నేటి పొదుపు ఆదుకునే విధంగా ప్రణాళికలు వేసుకోవాలి. దీపం ఉన్నప్పుడే ఇళ్లు చక్క బెట్టుకున్నట్లు, డబ్బు ఉన్నపుడే ఆదా చేయడం నేర్చుకోవాలి. మన నెలసరి ఆదాయంలో కొంత మొత్తం పొదుపు చేయడం వల్ల అనేక ప్రయోజనాలు కలుగుతాయని తెలుసుకోవాలి. ఆదా చేసిన వ్యక్తుల్లో ధైర్యం, మనో శాంతి, భయం తొలగడం, ప్రతికూల సమయాలను ఎదుర్కోగలగడమనే ధీమా, కుటుంబ సభ్యుల భద్రత, ఆనంద ఆరోగ్యకర వాతావరణం, పిల్లలకు ఆర్థిక క్రమశిక్షణ అలవడడం, ఆస్తులను పెంచకపోవడం, పిల్లలకు ఉన్నత చదువులను అందించగలగడం లాంటి ప్రయోజనాలు కలుగుతాయి. ప్రేమ పేరుతో గాని లేదా ఫాల్స్ ప్రిస్టేజ్ కోసం అంటూ పిల్లలు లేదా యువత అడిగినంతనే అధిక మొత్తంలో డబ్బును అందించడం వల్ల ఆ చిన్నారులకు లేదా యువతకు విచ్చలవిడిగా ఖర్చు చేయడం దురలవాటుగా మారుతుంది. నేడు చేసిన పొదుపు రేపటికి భరోసాను అందిస్తుంది. కుటుంబ అవసరాలు, పిల్లల విద్యకు తగిన ఖర్చులకు వెనకాడకుండా కొంత సొమ్మును విధిగా పొదుపు చేయాలి. ఉద్యోగంలో చేరిన రోజే పదవి విరమణ తేదీ ఖరారు అవుతుంది కాబట్టి తొలి నాళ్ల నుంచే పొదుపు మార్గం ఎంచుకోవాలి. ఆర్థిక క్రమశిక్షణతో వృత్తిలో ఎదుగుదల, సాఫీగా వైవాహిక జీవితం కొనసాగడం, స్వంత ఇల్లు కల సాకారం కావడం, పిల్లలకు ఉన్నత విద్య అందించడం, ఊహించని ఖర్చులను తట్టుకోవడం, వాహనాలను కలిగి ఉండడం లాంటి ప్రయోజనాలు కలుగుతాయి. 'తెలియక పోవడం తప్పు కాదు, తెలిసి పొదుపు చేయకపోవడం తప్పు' అని గమనించాలి. ఆర్థిక క్రమశిక్షణ కొరవడిన కుటుంబాల్లో గొడవలు, అప్పుల బాధలు, అశాంతి, భవిష్యత్తు పట్ల అనిశ్చితి, మానసిక ఒత్తిడితో అనారోగ్యాలు,:కుటుంబ పోషణలో ఇబ్బందులు, పిల్లల పెంపకంలో అవాంతరాలు లాంటి అవాంఛనీయ పరిస్థితులు ఎదురవుతాయి. మన పిల్లలకు విద్యతో పాటు మంచి అలవాట్లు, మానవీయ విలువలు, వ్యక్తిత్వ వికాసం, కనీస కంప్యూటర్ పరిజ్ఞానం, ఆర్థిక అక్షరాస్యత లాంటి అంశాలను తప్పనిసరిగా నేర్పించడా నేటి తల్లితండ్రులతో పాటు ఉపాధ్యాయుల బాధ్యత అని మరువరాదు. నాడు నగదుతో మాత్రమే జరిగిన క్రయవిక్రయాలు నేటి యువత చేతుల్లో క్రెడిట్ కార్డులు, డెబిట్ కార్డులు, ఆన్‌లైన్ చెల్లింపులు, ఈ-వాణిజ్యాలు లాంటి సౌకర్యాలు కొన్ని సందర్భాల్లో ప్రమాదకర పరిస్థితులకు దారి తీయడం చూస్తున్నాం. నేటి యువత ఆర్థిక అక్షరాస్యత ప్రాధాన్యాన్ని తెలుసుకొని, పొదుపుకు ప్రాధాన్యమిస్తూ, ఖర్చులకు పరిమితులను ఏర్పరచుకొని ముందుకు సాగితే వారి భవిష్యత్తు సాఫీగా, ఆనందంగా కొనసాగుతుంది.

# భారత స్వాతంత్ర్య చట్టం 1947

పొట్ట కోటికోసం, సుగంధ ద్రవ్యాల వ్యాపారార్థం 1498లో వాస్కోడగామా కాలికట్ లోని కోజికొడ్ ఓడ రేవులో కాలూనినది మొదలు ఐరోపా వర్తకుల రాకపోకలు భారత ఉప ఖండంలో ప్రారంభమైనాయి. 1757లో జరిగిన ప్లాసీ యుద్ధంలో రాబర్ట్ క్లైవ్ నేతృత్వంలోని బ్రిటీష్ సైన్యం బెంగాల్ నవాబుపై విజయం సాధించ టంతో, భారత దేశంలో ఈస్ట్ ఇండియా కంపెనీ పాలన ప్రారంభమైంది. 1773 రెగ్యులేటింగ్ చట్టం, 1784లో చేసిన ఇండియా చట్టం, 1833 చార్టర్ చట్టం మెదలైన చట్టాలు భారతదేశంలో బ్రిటీష్ అధికారాన్ని సుస్థిరం చేశాయి. 1849 పంజాబ్ ఆక్రమణ తరువాత అనేక చిన్నచిన్న తిరుగుబాట్లు, అనంతరం 1857 సిపాయిల తిరుగుబాటు ఫలితంగా, బ్రిటీష్ వారు ఈస్ట్ ఇండియా కంపెనీ పరిపాలనను రద్దు చేసి విక్టో రియా రాణి పరిపాలనను ప్రవేశ పెట్టారు. భారత పాలనా వ్యవహారాలను చూసుకోవటానికి వైస్రా యిని నియమించారు. ఈ విధంగా భారతదేశం నేరుగా బ్రిటీష్ పాలనలోకి వచ్చింది. 90 ఏళ్ల స్వాతంత్ర్య పోరాట క్రమాల అనంతరం చివరి బ్రిటీష్ గవర్నర్ జనరల్ అయిన విస్కౌట్ లూయిస్ మౌంట్ బాటెన్ 1947 జూన్ 3 న బ్రిటీష్ ఇండియాని లౌకిక భారత దేశం గాను, ఇస్లామిక్ పాకిస్తాన్ గాను విభజిస్తున్నట్లు ప్రకటిం చారు. 1947 ఆగస్టు 14న పాకిస్తాన్, 1947 ఇవ్వబడుతుంది. ఆగస్టు 15 న భారత దేశం స్వతంత్ర దేశాలుగా అవతరించాయి. భారత స్వాతంత్ర్య చట్టం 1947 అన్నది బ్రిటిషు ఇండియాను భారతదేశం, పాకిస్తాన్ అన్న రెండు స్వతంత్ర డొమినియన్లుగా విభజించేందుకు యునైటెడ్ కింగ్ డమ్ పార్లమెంటు చేసిన చట్టం. జూలై 18, 1947న ఈ చట్టం రాజ సమ్మతి పొందింది. సంప్రదింపుల అనంతరం జవహర్ లాల్ నెహ్రూ, వల్లభ్ బాయి పటేల్, ఆచార్య కృపలానీ ప్రాతినిధ్యం వహించిన కాంగ్రెస్ పార్టీ, మహమ్మద్ అలీ జిన్నా, లియాఖత్ అలీ ఖాన్, అబ్దుల్ రబ్ నిష్తార్ ప్రాతినిధ్యంలోని ముస్లిం లీగ్, సిక్కుల ప్రతినిధిగా సర్దార్ బల్దేవ్ సింగ్లతో గవర్నర్ జన రల్ ఆఫ్ ఇండియా లార్డ్ మౌంట్ బాటన్ ఒప్పందానికి వచ్చాక, భారత స్వాతంత్ర్య అనుకూలుడైన బ్రిటీష్ ప్రధాన మంత్రి క్లెమెంట్ అట్లీ ప్రభుత్వం, భారత గవర్నర్ జనరల్ లార్డ్ మౌంట్ బాటన్ కలిసి చట్టాన్ని తయారు చేశారు. అధికార బదిలీ కోసం సంప్రదింపులు చేసేందుకు వచ్చిన క్యాబి నెట్ మిషన్ సమైక్య భారత సమాఖ్య ప్రతిపాదన (మే 16 ప్రతిపాదన)కు కాంగ్రెస్, ముస్లింలీగ్ ల ఆమోదం లభించింది. కానీ కేబినెట్ మిషన్ సభ్యుడు క్రిప్స్ ఎవరికి అనుకూలమైన నిర్వచనం వారికి చెప్తూ ఆమోదం పొందడంతో వారు వెళ్ళగానే కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జవహర్ లాల్ నెహ్రూ ప్రసింగిస్తూ, దాన్ని పూర్తిగా తిరస్కరిం చాడు. దాంతో ఆగ్రహించిన ముస్లిం లీగ్ నాయ కుడు జిన్నా ప్రత్యక్ష కార్యాచరణకు పిలుపుతో హింసాత్మకమైన మలుపుతో కాంగ్రెస్, బ్రిటిషు ప్రభుత్వాలపై ఒత్తిడి వచ్చింది. ఈ నేపథ్యంలో దేశాన్ని సమాఖ్యగా ఉంచే మే 16 ప్రతిపాదన, పూర్తి బెంగాల్, పూర్తి పంజాబ్ లతో పాకిస్తాన్ విభజించి ఏర్పరిచే జూన్ 16 ప్రతిపాదనకు మధ్యగా మరో ప్రణాళికను ముందు సివిల్ సర్వెంట్ వి.కె.మీనన్ తయారు చేశారు. దీని ప్రకారం బ్రిటిషు ఇండియా... భారత దేశం, పాకిస్తాన్లుగా



విభజన అవుతుంది. అలాగే బెంగాల్, పంజాబ్ ప్రావిన్సులు కూడా విభజితమై, ముస్లింలు ఎక్కు వగా ఉన్న ప్రాంతాలు పాకిస్తాను, హిందువుల సంఖ్యాధిక్యత ఉన్న ప్రాంతాలు భారతదేశానికి లభిస్తాయి. ఇది మౌంట్ బాటన్ ప్రణాళికగా పేరొందింది. బ్రిటిష్ ప్రధాన మంత్రి క్లెమెంట్ అట్లీ 1947 ఫిబ్రవరి 20న చేసిన ప్రకటన ప్రకారం బ్రిటిషు ప్రభుత్వం బ్రిటిషు ఇండియాకు పూర్తి స్వంత ప్రభు త్వాన్ని కనీసం 1948 జూన్ నాటికి మంజూరు చేస్తుంది. తుది (అధికార) బదిలీ తేదీ నిర్ణయించిన తర్వాత సంస్థానాల భవితవ్యం నిర్ణయమవు తుంది. ప్రధానంగా లార్డ్ మౌంట్ బాటన్ ప్రణాళికగా పేరొందిన బ్రిటిషు ప్రభుత్వం 1947 జూన్ 3న ప్రతిపాదించిన ప్రణాళికలో గల అంశాలు భారత విభజనకు సూత్రాన్ని బ్రిటిషు ప్రభుత్వం అంగీకరించింది. వారసులుగా వచ్చే ప్రభుత్వాలకు డొమినియన్ స్థాయి ఇవ్వ బడుతుంది. బ్రిటిషు కామన్వెల్త్ నుంచి ఎప్పుడైనా తప్పుకునేందుకు షర తులులేని హక్కు ఉంటుంది. అలా భారత స్వాతంత్ర్య చట్టం 1947 అన్నది జూన్ 3 ప్రణాళికకు అమలు వంటిది. 1947 ఆగస్టు 15న బ్రిటిష్ ఇండియాను భారత దేశం, పాకిస్తాన్ అనే రెండు కొత్త దేశాలుగా విభ జించడంబీ బెంగాల్, పంజాబ్ ప్రావిన్సుల విభ జించి, రెండు కొత్త దేశాలకు పంపకం చెయ్యడంబీ రెండు కొత్త దేశాలలో గవర్నర్ జనరల్ కార్యాల యాన్ని బ్రిటన్ రాచరికపు ప్రతినిధిగా ఏర్పాటు చేయడంబీ రెండు కొత్త దేశాల రాజ్యాంగ సభలకు పూర్తి శాసనాధికారాన్ని ఇవ్వడంబీ 1947 ఆగస్టు 15 న సంస్థానాలపై బ్రిటిష్ అధికారాన్ని ముగిం చడం. స్వతంత్రంగా ఉండడానికి గాని, ఏదో ఒక దేశంలో చేరడానికి గాని వాటికి ఉన్న హక్కును గుర్తించడంబీ బ్రిటిషు చక్రవర్తి 'భారత చక్రవర్తి' అనే పేరును వాడడాన్ని రద్దు చేయడం (కింగ్ జార్జ్ %ఎ×% రాజు 1948 జూన్ 22 న రాజ ప్రకటన ద్వారా దీన్ని అమలు చేశాడు). సాయుధ దళాల విభజనతో సహా ఉమ్మడి ఆస్తిని రెండు కొత్త దేశాల మధ్య పంపకానికి ఈ చట్టం ఏర్పాటు చేసింది. ఈ చట్టం ప్రకారం భారతదేశం, పాకిస్తాన్. రెండు కొత్త డొమినియన్లు భారత సామ్రాజ్యం నుండి. ఉద్భవిస్తాయి. 1947 ఆగస్టు 15 ను విభజన తేదీగా నిర్ణయించారు. కొత్త రాజ్యాంగాన్ని రూపొందించే లోపు, కొత్త రాజ్యాలను, దాని ప్రావిన్సులనూ భారత ప్రభుత్వ చట్టం 1935కు లోబడి కొత్త డొమినియన్ల ఏర్పాటు ఫలితంగా...హిస్ మెజెస్టీ ప్రభుత్వం కొత్త డొమినియన్లపై అన్ని బాధ్య తలను కోల్పోయింది. భారతీయ రాష్ట్రాలపై హిజ్ మెజెస్టీ ప్రభుత్వం అధికారం ముగిసింది. ఈ చట్టం ఆమోదించే టప్పుడు అమలులో ఉన్న భారతీయ రాష్ట్రాలు, గిరిజన ప్రాంతాలతో ఉన్న అన్ని ఒప్పం దాలూ, ఒడంబడికలూ ముగిశాయి. బ్రిటిష్ క్రౌన్ బిరుదుల నుండి 'భారత చక్రవర్తి' అనే బిరుదు తొలగించబడింది. సెక్రెటరీ ఆఫ్ స్టేట్ ఫర్ ఇండియా కార్యాలయం రద్దు అయింది. 1947 జూన్ 4 న, మౌంట్ బాటెన్ విలేకరుల సమావేశం నిర్వహించారు. తద్వారా దేశంలోని 563 కు పైగా ఉన్న భారతీయ సంస్థానాలకు, బ్రిటన్కు మధ్య ఉన్న ఒప్పందం సంబంధాలు ముగిసి పోతాయని, 1947 ఆగస్టు 15న బ్రిటిష్ అధికారం ముగుస్తుందని, క్రొత్త డొమినియన్లలో ఏదో ఒకదానిలో చేరడానికి, లేదా స్వతంత్రంగా ఉండడానికి వారికి స్వేచ్ఛ ఉంటుందని వివరిం చారు. చివరి వైస్రాయ్ లార్డ్ మౌంట్ బాటన్ భారత గవర్నర్ జనరల్గా కొనసాగాలని భారత నాయకులు కోరారు. జవహర్లాల్ నెహ్రూ భారత ప్రధాని, సర్దార్ వల్లభాయ్ పటేల్ హెూంమంత్రి అయ్యారు. ఆగస్టు 15 నాటికి 560కి పైగా రాచ రిక రాష్ట్రాలు భారత దేశానికి చేరాయి. తర్వాత జమ్మూ కశ్మీర్ 1947 అక్టోబరు 26 న, హైదరా బాద్ రాజ్యం భారత ప్రభుత్వ 1948 సెప్టెంబరు 13 న సైనిక చర్య జోక్యం ద్వారా సెప్టెంబర్ 17న భారతదేశంలో విలీనం అయింది.

# సామాజిక సంస్కర్త గోపరాజు లవణం

జి. లవణం లేదా లవణంగా సుపరిచితులు అయిన గోపరాజు రామచంద్ర లవణం (10 అక్టోబర్ 1930 - 14 ఆగష్టు 2015)... గోరా గా ప్రసిద్ధి చెందిన గోపరాజు రామచంద్ర రావుకు లవణం పెద్ద కుమారుడు. ఉప్పు సత్యాగ్రహం సాగుతున్న కాలంలో పుట్టిన ఆయనకు లవణం అని పేరు పెట్టారు. తొమ్మిది మంది సంతానం కాగా, గోరా తన కుమారులకు వారు పుట్టినప్పటి ప్రపంచ, దేశ పరిస్థితులకు అద్దం పడుతూ విలక్షణమైన పేర్లు పెట్టాడు. ఉప్పు సత్యాగ్రహం సాగుతున్న కాలంలో పుట్టిన కుమారునికి లవణం అని, భారతీయులు ఛట్ట సభల్లో నిలిచి గెలిచిన కాలంలో పుట్టిన కొడుక్కు విజయం: అని, రెండవ ప్రపంచ యుద్ధ కాలంలో పుట్టిన కుమారులకు సమరం, నియంత అని, తొమ్మిదవ సంతానానికి నవ్ అని పేర్లు పెట్టారు. గాంధీ ఇర్విన్ ఒడంబడిక సందర్భంలో పుట్టిన అమ్మాయికి మైత్రి అని, మరో కుమార్తె పేరు మనోరమ అని పెట్టారు. లవణం తండ్రి బాటలో నడిచాడు. లవణం భారతీయ సామాజిక సంస్కర్త. గాంధేయవాది, హేతువాది. ఆయన భారతీయ సమాజంలోని అంటరానితనాన్ని తొలగించడానికి పని చేశాడు. ఆయన నాస్తికుడు. ఆయన సతీమణి హేమలత లవణంతో కలిసి సంస్కార్ సంస్థను స్థాపించారు. నాస్తికమార్గం పత్రికల సంపాదకుడుగా పని చేసాడు. లవణం చిన్నతనం లోనే స్వాతంత్ర్యోద్య మంలో పాల్గొన్నాడు. 1973లో విజయవాడ హేతువాద సంఘ అధ్యక్షుడిగా నియమితుడు అయినాడు. అస్పృశ్యతా నిర్మూలన కుల నిర్మూలన కోసం కృషిచేశాడు. నవయుగ కవి చక్రవర్తి, పద్మ విభూషణ్ గుర్రం జాషువా యొక్క కుమార్తె హేమలతను మహాత్మా గాంధీ ఆశ్రమంలో వివాహం చేసుకున్నాడు. గాంధేయ విలువలకు కట్టుబడి సామాజిక అభ్యున్నతికి అంకితమై పని చేశాడు. మహాత్మాగాంధీ వ్యక్తిత్వం, వినోబా భావేల ప్రభావంతో, నిరాడంబరంగా ఎలా జీవించాలో వారి నుంచే నేర్చుకున్నాడు. సామాజిక జాగృతికి అనేక విధాల కృషి చేస్తున్న లవణం హేతువాదం, నాస్తిక వాదంపై అనేక గ్రంథాలు రచించాడు. సంఘం, ది ఎథిస్ట్, నాస్తిక మార్గం పత్రికలు లవణం సంపాదకీయంలో వెలువడ్డాయి. భారత నాస్తిక కేంద్రం డైరెక్టర్ గా వ్యవహరించాడు. సమాజంలో వేళ్లూనుకున్న మూఢ విశ్వాసాలు, మత మౌఢ్యానికి వ్యతిరేకంగా అనేక ఉద్యమాలను నడిపాడు. హేమలత, లవణం దంపతులు గొప్ప సంఘ సంస్కర్తలు. సంస్కార్ అనే స్వచ్ఛంద సంస్థను స్థాపించి, నిజామాబాద్ జిల్లాలో జోగిని వ్యవస్థను రూపుమాపేందుకు కంకణం కట్టుకున్నారు. నిజామాబాద్ జిల్లా వర్ని మండలంలో ఉంటూ జిల్లాలో ఎన్నో



గ్రామాలను దత్తత తీసుకుని, అనేక సంఘసేవా, గ్రామాభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. నిజామాబాద్ జిల్లాలో ఉన్న 'జోగినీ' దురాచార వ్యవస్థను, ప్రజల్లో ఉన్న మూఢ నమ్మకాలను తొలగించి, ప్రజలను చైతన్య పరచి, దురాచారాలను పూర్తిగా నిర్మూలించ గలిగారు. "ప్లాన్ ఇంటర్నేషనల్" వారి ఆర్థిక సాయంతో అనేక గ్రామాభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తూ మార్ని రామకృష్ణారావు సలహా మేరకు అక్బర్ నగర్ గ్రామంలో గ్రామస్థుల సహాయంతో ప్రకృతి ఆశ్రమాన్ని 1997 లో ప్రారంభించడం జరిగింది. అయితే 2006 లో సంస్థతో చేసుకున్న 9 సంవత్సరాల అగ్రిమెంట్ పూర్తి అయిపోవడం వల్ల వచ్చే రోగులు ఇచ్చే ఆదాయంతో ఆశ్రమం నిర్వహించడం కష్టం అయింది. పల్లెటూరు అవడం, మరియు 5,10 కి మించి రోగులు రాకపోవడం వల్ల ఆశ్రమ నిర్వహణ కష్టమయింది. ఆ సమయంలో లవణం దంపతులు, మార్ని రామకృష్ణారావును కలసి మంతెన సత్యనారాయణ రాజుకు ఆ ప్రకృతి ఆశ్రమం ఉచితంగా 33 సంవత్సరాల లీజు అగ్రిమెంటుతో అప్పగించడం జరిగింది. అలా సంస్కార్ ప్రకృతి ఆశ్రమం అతి తక్కువ ఫీజులతో భారత దేశంలో మరెక్కడాలేనంత తక్కువ ధరలలో వైద్యసేవలందింస్తోంది. నాస్తికత్వం - అభివృద్ధి-చరిత్ర 1978, కోవూర్ జీవితం 1980 తదితర రచనలు చేశాడు. నేను నాస్తికుడిని, దేవుని నమ్మను. పూజించను. ఇతరులు ఎంతోమంది నమ్ముతారు. పూజిస్తారు. ఒకరి భావాలు మరొకరికి నచ్చవు. కొందరు నన్ను వ్యతిరేకిస్తారు. ఇంకొందరు ముఖం మీదనే తిడతారు. అయినా నేను వారి పట్ల ద్వేష భావం పెంచుకోను. పోట్లాటకు, వాదనలకు దిగను నేను స్వతహాగా హాస్య ప్రియుడిని, ఎప్పుడూ సరదాగా ఉండాలనుకునే మనస్తత్వం నాది అని తరుచూ చెపుతుండే వాడు. 1991లో అంతర్జాతీయ నాస్తికత్వాన్ని 1980 నుండి 1990 వరకు ప్రోత్సహించి నందుకు లాస్ ఏంజిల్స్ లోని నాస్తికుల యునైటెడ్ నుండి నాస్తికుడు అవార్డు, 2009లో డీనోటిఫైడ్ తెగల సభ్యులకు పునరావాసం మరియు ఉపాధి అవకాశాలను అందించి నందుకు జమ్నాలాల్ బజాజ్ అవార్డు, 2011లో ప్రపంచ శాంతికి మరియు మానవత్వానికి సేవ చేసినందుకు వైష్ణవ సెంటర్ ఫర్ ఎన్లైట్మెంట్తో అనుబంధంగా ఉన్న ఇంటర్నేషనల్ సర్వీస్ సొసైటీ నుండి లైఫ్‌ఎమ్ అచీవ్ మెంట్ అవార్డు, 2015లో మానవ హక్కులు మరియు సామాజిక సంస్కరణలను ప్రోత్సహించడానికి ఆయన చేసిన కృషికి హైదరాబాద్ లోని ప్రోబ్ రిసోర్స్ సెంటర్ ఫర్ జర్నలిస్ట్ నుండి అంతర్జాతీయ హ్యూమనిస్ట్ అవార్డు తదితరాలు ఆయనకు లభించాయి. కొంత కాలం ఊపిరి తిత్తుల వ్యాధితో బాధపడుతూ, 2015, ఆగష్టు 14న విజయవాడలోని ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు.

# చౌటుప్పల్ లో హర్ ఘర్ తిరంగా ర్యాలీ

**చౌటుప్పల్.ఆగస్టు13. ప్రభాత సూర్య:** చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో భారతీయ జనతా యువమోర్చా ఆధ్వర్యంలో 79 వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపుమేరకు హర్ ఘర్ తిరంగా ర్యాలీని బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడుతూ... దేశంలో కొందరు నకిలీ గాంధీల వేషం వేసుకొని దేశాన్ని అస్తీర్ణపరచాలని చాలామంది చూస్తున్నారన్నారు. వారందరికీ బుద్ధి వచ్చే విధంగా స్వతంత్ర దినోత్సవ సందర్భంగా ప్రతి పథకాన్ని ఎగరవేసి దేశభక్తిని చాటి వారికి బుద్ధి చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ గుత్తా వెంకటరామిరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు రమణ గోని శంకర్, మునుగోడు అసెంబ్లీ కన్వీనర్ దూడల బిక్షం గౌడ్,బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి దిండు భాస్కర్, బిజెపి మున్సిపల్



అధ్యక్షురాలు కడారి కల్పన,మండల అధ్యక్షులు కైరం కొండ అశోక్, బీజేవైఎం మండల అధ్యక్షుడు పబ్బు వంశీ గౌడ్, బిజెపి పార్టీ సీనియర్ నాయకులు గుజ్జుల సురేందర్ రెడ్డి, కంచర్ల గోవర్ధన్ రెడ్డి, బత్తుల జంగయ్య, చినుకాని మల్లేశం,



ఉబ్బు బుచ్చయ్య,రిక్కల సుధాకర్ రెడ్డి, ముత్యాల భూపాల్ శ్రీధర్ బాబు,ఆలే చిరంజీవి,యువ మోర్చా నాయకులు వినయ్ రెడ్డి, అంతటి నరేష్, పందుల శరత్, సంతోష్, పవన్, శివ, కార్తీక్, ప్రకాష్, విద్యార్థులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ ది ఫామ్ హౌస్ పాలన కాంగ్రెస్ ది ప్రజా పాలన

ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్

**నల్గొండ ఆగస్టు 13 ప్రభాత సూర్య** సూర్యాపేట ఎమ్మెల్యే గుంతకండ్ల జగదీశ్ రెడ్డి దగాకోరు మాటలు ప్రజలు ఎవరు నమ్మడం లేదని ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ అన్నారు. బుధవారం నల్గొండలోని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో నల్లగొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్మల మోహన్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి తో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అసలైన దద్దమ్మలు బీఆర్ఎస్ పార్టీ పాలకులని పేర్కొన్నారు. మంత్రులపై జగదీష్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. బిఆర్ఎస్ పార్టీ పూర్తిగా ప్రజావిశ్వాసం కోల్పోయిందని స్పష్టం చేశారు. అధికారంలో ఉన్నప్పుడు కుటుంబ పాలన సాగించి బీఆర్ఎస్ పార్టీ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని జీర్ణించుకోవడం లేదని విమర్శించారు. ఎస్ఎల్బీసీ,డిండి, నక్కల గండి ప్రాజెక్టులు కాంగ్రెస్ హయాంలోనే అన్ని పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. మేం చేసిన అభివృద్ధి మీరు చేసిన అవినీతిపై చర్చకు సిద్ధమా అని ప్రశ్నించారు. మా మంత్రులు జిల్లా సర్వతో ముఖ అభివృద్ధి కోసం పనిచేస్తున్నారనీ అన్నారు. మా మంత్రులపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకోమని హెచ్చరించారు. ప్రజలే బిఆర్ఎస్ నాయకులపై తిరగబడే రోజులు దగ్గరపడ్డాయని అన్నారు. ఉత్తంకుమార్ రెడ్డి మంత్రి అయిన తర్వాత అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు, సన్న




బియ్యం వస్తున్నాయని అన్నారు. కారులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అవుతున్నాయని పేర్కొన్నారు. ఇలా ఎన్నో చారిత్రాత్మక పథకాలను అమలు చేస్తూ ముందుకు పోతున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాన్ని దేనిని స్పష్టం చేశారు. మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉత్తంకుమార్ రెడ్డిలను బిఆర్ఎస్ ప్రభుత్వం నల్గొండ జిల్లాలో పెండింగ్ లో పెట్టిన సాగు తాగు నీటి ప్రాజెక్టులన్నింటినీ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని నిధులు విడుదల చేసి పూర్తి చేయడానికి కృషి చేస్తున్నాడని అన్నారు. డిండి, ఏదుళ్ళ ప్రాజెక్టుకు వేల కోట్లు కేటాయించడం జరిగిందని తెలిపారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ఏ ప్రాజెక్టులను పూర్తి చేయకుండా నిర్లక్ష్యం వహించిందని విమర్శించారు. బిఆర్ఎస్ హయంలో బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టుకు నిధులు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేసిందని ఆరోపించారు. ఈ విలేకరుల సమావేశంలో నల్గొండ మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, మాజీ జెడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య, కత్తుల కోటి, రామ్ రెడ్డి, మామిడి కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.


# మూసి పరివాహ ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

-ఉధృతంగా ప్రవహించే వాగులను దాటవద్దు...
-జూలూరు,సంగెం మూసి నది వరద ఉధృతిని పరిశీలన...
-రాచకొండ సీపీ జి.సుధీర్ బాబు

**చౌటుప్పల్.ఆగస్టు 13. ప్రభాత సూర్య :** అకాల భారీ వర్షాలు ఉన్నందున మూసి పరివాహ ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రాచకొండ సీపీ జి సుధీర్ బాబు అన్నారు. బుధవారం యాదాద్రి భువనగిరి జిల్లా పోచంపల్లి మండలం జూలూరు రుద్రవెల్లిలో లెవెల్ బిడ్జి వద్ద, సంగెం భీమలింగం వద్ద ప్రవహిస్తున్న మూసీ వరద నీటి ఉధృతిని చౌటుప్పల్ ఏసిపి పి మధుసూదన్ రెడ్డి, సంబంధిత అధికారులతో కలిసి ఆయన పరిశీలించి పలు సూచనలను, సలహాలను, తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేశారు . అనంతరం చౌటుప్పల్ పోలీస్ స్టేషన్ను సందర్శించి వారు మాట్లాడుతూ... జిల్లాలో రానున్న కొద్దిగంటలో వర్షపాతం ఎక్కువగా అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ తెలియజేసినందున మూసి పరివాహ ప్రాంతాల వద్ద నివసించే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. రోడ్లపై ఉధృతంగా ప్రవహించే వాగుల వద్ద యువకులు, వాహనదారులు



అప్రమత్తంగా ఉండాలని, అలాగే వరద ప్రవాహాన్ని దాటుకుని అవతలకి వెళ్లే సాహసం చేసి ప్రాణాల మీద కొని తెచ్చుకోవద్దని కోరారు. పాత ఇండ్లలో నివసించేవారు సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని సూచించారు. పశువులను యజమానులు వరద ప్రవాహం వైపు వెళ్లకుండా చూసుకోవాలని తెలిపారు. అలాగే రెవెన్యూ,పోలీసు అధికారులు సూచించిన సలహాలను ప్రజలు పాటించాలని ఆయన కోరారు. ప్రమాదకరమని గుర్తించబడిన ప్రదేశాల



వద్ద పోలీసులను పహారా ఉంచినట్లు, ప్రజలు వారికి సహకరించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ లక్ష్మీనారాయణ, చౌటుప్పల్ ఏసీపీ పి మధుసూదన్ రెడ్డి, ట్రాఫిక్ ఏసిపి ప్రభాకర్ రెడ్డి, చౌటుప్పల్ సిఐ మన్మధ కుమార్, రామన్నపేట సీఐ వెంకటేశ్వర్లు, రూరల్ సీఐ రాములు, మోత్కూరు సిఐ వెంకటేష్, ట్రాఫిక్ సిఐ విజయమోహన్, చౌటుప్పల్ ఎస్సై యాదగిరి, పోచంపల్లి ఎస్సై భాస్కర్ రెడ్డి, నారాయణపూర్ ఎస్సై జగన్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నాగలకుంటను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్

-ప్రజల అప్రమత్తంగా ఉండాలి...
చౌటుప్పల్ మున్సిపల్ కమిషనర్ జి వెంకటరామిరెడ్డి

**చౌటుప్పల్.ఆగస్టు13. ప్రభాత సూర్య :** వాతావరణ శాఖ సూచనల మేరకు అధిక వర్షం ఉన్నందున చౌటుప్పల్ మున్సిపల్ కమిషనర్ జి వెంకటరామిరెడ్డి బుధవారం చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని నాగులకుంటను పరిశీలించారు. సంబంధిత ఇంజనీర్ ను పిలిపించి నాగులకుంట పరిసరాలను పరిశీలించి వరద నీటి ఇబ్బందుల గురించి చర్చించి, తగు సూచనలు సలహాలు ఇచ్చారు. అనంతరం రాష్ట్రంలో భారీ వర్ష సూచన హెచ్చరికలు ఉన్నందున జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం మున్సిపల్ కార్యాలయంలో కార్యాలయ సిబ్బంది, వార్డ్ ఆఫీసర్, బిల్ కలెక్టర్ లతో రివ్యూ మీటింగ్ నిర్వహించారు. పట్టణ కేంద్రంలో గ్రామీణ ప్రాంతాలలో శిథిలావస్థలో ఉన్న గృహాలను గుర్తించాలని, వాటిని ఖాళీ చేయించి వారికి ప్రాణం నష్టం కాని, ఆస్తి నష్టం జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. అన్ని కాలనీలలో ఎటువంటి వరద నీరు నిలవకుండా చూసుకోవాలని తెలిపారు. కాలువలలో చెత్త చెదారం అడ్డు పడకుండా చూసుకోవాలని వారికి తెలియజేశారు. అదేవిధంగా అధిక వర్షాభావ హెచ్చరికల మేరకు కార్యాలయంలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసి 24 గంటలు మూడు షిఫ్టులలో విధులు నిర్వహించవలసిందిగా సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. ప్రజలు వర్షాలు పడుతున్నప్పుడు కరెంట్ స్తంభాలను తాకవద్దని, అలాగే ఇండ్లలో కూడా విద్యుత్ పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.



వర్షాభావ ప్రభావంతో ఎటువంటి ఇబ్బంది కలిగిన ప్రజలు 7799883937,701359 4121 హెల్ప్ లైన్ నెంబర్లకు సంప్రదించాలని తెలిపారు.

# యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

-మున్సిపల్ కార్యాలయంలో మాదకద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ
-విద్యతో బంగారు భవిష్యత్తుకు పునాదులు వేసుకోవాలి
-చౌటుప్పల్ మున్సిపల్ కమిషనర్ జి వెంకటరామిరెడ్డి

**చౌటుప్పల్.ఆగస్టు13. ప్రభాత సూర్య:** యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి, చక్కగా చదువుకొని విద్యతో బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని చౌటుప్పల్ మున్సిపల్ కమిషనర్ జి వెంకటరామిరెడ్డి అన్నారు. నిషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం లో భాగంగా చౌటుప్పల్ పురపాలక సంఘం కార్యాలయం ఆవరణలో బుధవారం కార్యాలయ సిబ్బంది, బిల్ కలెక్టర్లు, వార్డ్ ఆఫీసర్లతో కమిషనర్ వెంకట్ రామ్ రెడ్డి మాదకద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞను చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గంజాయి వంటి మత్తు పదార్థాలు చాక్లెట్ రూపంలో వస్తున్నాయని, హై స్కూల్,కళాశాల విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా చూసుకోవాల్సిన బాధ్యత జీవనశైలిని అనుసరిస్తూ తోటి వారికి ఆదర్శంగా ఉండాలని అన్నారు. ఎవరికైనా డ్రగ్స్ అమ్మకం కొనుగోలు, అక్రమ రవాణా చేసే వ్యక్తుల సమాచారం తెలిస్తే సంబంధిత పోలీసు అధికారులకు తెలియజేయాలని కోరారు. నేటి యువతను భావి భారత పౌరులుగా తీర్చిదిద్ది దేశాభివృద్ధికి



ఉపయోగపడేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ అంజయ్య, ఆర్ఓ శ్రీధర్ రెడ్డి, అకౌంటెంట్ వరలక్ష్మి, పర్యావరణ ఇంజనీర్ రేణు కుమార్ , కార్యాలయ సిబ్బంది, వార్డు ఆఫీసర్లు బిల్ కలెక్టర్లు పాల్గొన్నారు.

## నూతన కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభం



**సంస్థాన్ నారాయణపురం, ఆగస్టు. 13( ప్రభాత సూర్య ):** యాదాద్రి భువనగిరి జిల్లా: జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో నూతన కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభమైంది. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కరంటోత్ శ్రీనివాస్ నాయక్ ఈ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యకర్తలకు, ప్రజలకు అందుబాటులో ఉండేలా ఈ కార్యాలయాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. పార్టీ కార్యక్రమాలను మరింత విస్తృతం చేసేందుకు, ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు ఈ కార్యాలయం కేంద్రంగా పనిచేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ తమ ఇళ్లపై జాతీయ జెండాను ఎగురవేసి దేశానికి మద్దతు తెలపాలి

తుర్కయంజాల్ మున్సిపాలిటీ బీజేపీ అధ్యక్షుడు నర్సింహారెడ్డి



**తుర్కయంజాల్, ఆగస్టు 13, ప్రభాత సూర్య:** 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని తుర్కయంజాల్‌లో బుధవారం తిరంగా ర్యాలీ నిర్వహించారు. సాగర్ రహదారిపై 79 అడుగుల భారీ జాతీయ జెండాతో ర్యాలీ నిర్వహించారు. స్వాంతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా నిర్వహించిన ఈ ర్యాలీలో పెద్ద ఎత్తున విద్యార్థులు, రాజకీయ నాయకులు పాల్గొన్నారు. భారత్ మాతాకీ జై అంటూ దేశభక్తి ఉప్పొంగేలా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం బీజేపీ తుర్కయంజాల్ మున్సిపల్ అధ్యక్షుడు నర్సింహారెడ్డి మాట్లాడుతూ ప్రధాని నరేంద్రమోదీ పిలుపుమేరకు, ఆపరేషన్ సిందూర్ విజయానికి చిహ్నంగా ర్యాలీ నిర్వహించినట్లు తెలిపారు. దేశ సైనికుల పరాక్రమం ప్రపంచానికి తెలిసిందన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఇళ్లపై జాతీయ జెండాను ఎగురవేసి దేశానికి మద్దతు తెలపాలని నర్సింహారెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర క్రమశిక్షణా సంఘం సభ్యులు బోసుపల్లి ప్రతాప్, బీజేపీ సీనియర్ నాయకులు కొత్త రాంరెడ్డి, బచ్చిగళ్ల రమేష్, పాపయ్యగౌడ్, నరసింహా గౌడ్, కందాల బలదేవరెడ్డి, నోముల కార్తీక్ గౌడ్, గంట ప్రభాకర్ రెడ్డి, కరాడి శ్రీలత అనిల్ కుమార్, పలుస శ్రవణ్ గౌడ్, అర్జున్ గౌడ్, నక్క రవీందర్, సంజీవ రెడ్డి, మాడుగల బాలకృష్ణ, సురేష్, కృష్ణ, దాసు, ధార వెంకటేశ్, విశాల్, అజయ్, శివ తదితులు పాల్గొన్నారు.

## నల్గొండలో మాదకద్రవ్య నిర్మూలనపై మానవహారం




**నల్గొండ, ఆగస్టు 13 ప్రభాత సూర్య** నల్గొండ జిల్లా కేంద్రంలోని బుధవారం మహిళా, శిశు, వికలాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో, నల్గొండ పాలిటెక్నిక్ కళాశాల ఐటీ హబ్ ఆవరణలో విద్యార్థినీ విద్యార్థులతో మాదకద్రవ్య నిర్మూలనపై మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా నల్గొండ జిల్లా అదనపు ఎస్పీ రమేష్ విద్యార్థులందరితో మాదకద్రవ్యాల నిర్మూలనపై ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో జిల్లా వయోవృద్ధుల శాఖ ఫీల్డ్ రెస్పాన్స్ ఆఫీసర్ మునగాల నాగిరెడ్డి, నల్గొండ రూరల్ ఎస్సై సైదా బాబా, పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయుల బృందం, మిషన్ పరివర్తన్ వాలంటీర్లు భరత్, శ్రీకాంత్, పోలీస్, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


## గుర్తు తెలియని మృతదేహం లభ్యం



**నల్గొండ ఆగస్టు 13 ప్రభాత సూర్య** బుధవారం 13.08.2025 రోజున సాయంత్రం 04.00 గంటల సమయంలో నల్గొండ క్లాక్ టవర్ వద్ద గల సెల్ ఫోన్ షాప్ వద్ద సుమారు 45-50 సంవత్సరాల వయస్సు గల గుర్తు తెలియని మగ వ్యక్తి చనిపోయి ఉన్నాడు. ఇట్టి మృతుడి వివరాలు, చిరునామా తెలియదు. మృతుడి గురించి ఎవరు కూడా పోలీస్ స్టేషన్ కు రానందున్న మృతదేహాని నల్గొండ ప్రభుత్వ హాస్పిటల్ మార్చురి గది నందు భద్రపరచనైనది. ఇట్టి మృతుడి వివరాలు తెలిసినచో నల్గొండ 1 టౌన్ పోలీసు స్టేషన్ కు గాని, ఎస్ఐ 8096849380 కు గాని, స్టేషన్ ఫోన్ నెంబర్ కు గాని సమాచారం తెలుపగలరు

## మాధగోని వారి వివాహ వేడుకల్లో పాల్గొన్న

కాంగ్రెస్ పార్టీ
నాయకులు ఉప్పల లింగస్వామి



**సంస్థాన్ నారాయణపూర, ఆగష్టు 13( ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపూర మండల కేంద్రానికి చెందిన మాధగోని బాలరాజు- కీర్తిశేషులు అండాలు దంపతుల కుమారుడు మాధగోని గిరి- కవిత నూతన దంపతుల వివాహం రిక్కల సత్తిరెడ్డి గార్డెన్ ఫంక్షన్ హాల్ కొయ్యలగూడెం లో వారి వివాహ వేడుకలకు హాజరై నూతన దంపతులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మందు గుల బాలకృష్ణ, మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ, ప్రాచీన శివాలయం చైర్మన్ పాలకూర సతీష్ గౌడ్, క్రైమ్ మిర్రర్ రిపోర్టర్ వెంకటేష్, గుడిగంటి రాజు, ఉప్పల నాగరాజు, మారగోని శంకర్, పాలకూర స్వామి, సికిల మెట్ల శివ ప్రసాద్, మాధగోని వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

# కుమ్మరి సామాజిక వర్గం రాజకీయంగా ఎదగాలి

-మాజీ డిజిపి జుజ్జవరపు పూర్ణచంద్రరావు

**ఖమ్మం( సూర్య ప్రతినిధి)** కుమ్మరి సామాజిక వర్గం రాజకీయంగా ఎదగాలని మాజీ డిజిపి జుజ్జవరపు పూర్ణచంద్రరావు పిలుపునిచ్చారు. దక్ష ప్రజాపతి శాలివాహన సొసైటీ శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఖమ్మం రాయల్ వోక్ ఎంఎస్ఆర్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన రాజకీయ చైతన్య సమావేశంలో పూర్ణచంద్రరావు మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకు 16 సార్లు ఎన్నిక నిర్వహించిన ఎమ్మెల్యేల కోటాలో జరిగిన వాస్తవ పరిస్థితులను సభలో వచ్చిన వారందరికీ కూలంకుషంగా విశదీకరించారు. కుమ్మరి కులంలో పుట్టి 1.4 జనాభా శాతం ప్రకారం ఉన్న మన తెలంగాణ రాష్ట్రంలో స్వాతంత్రం వచ్చినప్పటి నుంచి నేటి వరకు కూడా అసెంబ్లీకి అడుగుపెట్టకపోవడం గురించి పూర్తిగా వివరించి రాజకీయంగా ఏ విధంగా ఎదగాలి అని పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మాట్లాడిన బీసీ టైమ్స్ లీడర్ సంఘపు సూర్యారావు మాట్లాడుతూ సంఘంలో విద్య అనేది చాలా ముఖ్యమని విద్యతోటి అన్ని విధాలుగా న్యాయం జరుగుతుందని అన్ని విధాలుగా ఆలోచిస్తారని తెలిపారు. ఈ సందర్భంగా మట్టి మనుషులు పత్రిక ఎడిటర్ మాట్లాడుతూ కుల సంఘ అభివృద్ధికి ఏ విధంగా పాటుపడాలి కులమంటే మట్టి కాదోయ్ కులం అంటే మనుషులోయ్ కులం రాజకీయంగా ఎదగాలంటే ఏ విధంగా చేయాలనేది పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్ అధ్యక్షులు దరిపల్లి కిరణ్ మాట్లాడుతూ కుమ్మరి కులంలో పుట్టిన ప్రతి ఒక్కరూ విద్య పరంగా ఎదగాలని ప్రతిష్టాత్మకమైన ఐఐటి ఐఐఎం చదువుకునే కుమ్మరి కులస్తుల విద్యార్థిని విద్యార్థులకు ఏ ఆర్థిక సహాయం కావాలన్నా శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్ చేయూతనిస్తుందని తెలియజేశారు. దరిపల్లి విద్యాసంస్థల్లో ఉచిత విద్యాబోధన మరియు భోజనవసతి సదుపాయాలు కల్పిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా దక్ష ప్రజాపతి శాలివాహన సొసైటీ అధ్యక్షులు తిగుళ్ల వెంకటరమణ సభను ఉద్దేశించి మాట్లాడుతూ అందరి సలహాలు సూచనలు తోటి సొసైటీని బలోపితం చేసి ముందుకు తీసుకుని వెళ్తానని తెలిపారు. ఈ సందర్భంగా శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్ రాష్ట్ర నాయకులు వర్కింగ్ ప్రెసిడెంట్ కానుగుల రాధాకృష్ణ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రాజకీయ చైతన్యం కలిగి ఉండాలని ప్రతి ఒక్కరికి కూడా విద్యాబుద్ధులు నేర్పించాలని తద్వారా కుమ్మర కుల అభివృద్ధికి పాటుపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్ దక్ష ప్రజాపతి శాలివాహన సొసైటీ సభ్యులను తెలంగాణ రాష్ట్ర మాజీ డిజిపి జుజ్జవరపు పూర్ణచంద్రరావు ప్రత్యేకంగా పేరుపేరునా అధ్యక్షులు దరిపల్లి విద్యాసంస్థల అధినేత డాక్టర్ దరిపల్లి కిరణ్ దక్ష ప్రజాపతి శాలివాహన సొసైటీ అధ్యక్షులు తిగుళ్ల వెంకటరమణ శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్ రాష్ట్ర వర్కింగ్



ప్రెసిడెంట్ కానుగుల రాధాకృష్ణ కొత్తగూడెం జిల్లా నాయకులు బాడిశ శంకర్రావు మల్లెల రామనాథం అడ్వకేట్ ఓరుగంటి శేషగిరిరావు అడ్వకేట్ మామిడి హనుమంతరావు ఖమ్మం జిల్లా నాయకులు శనిగరం ఉపేందర్ శనిగారపు సత్యనారాయణ దక్ష ప్రజాపతి శాలివాహన సొసైటీ కార్యవర్గ సభ్యులు కార్యదర్శి విలాసాగారపు ప్రసాద్ ట్రెజరర్ కొలిచలం చిరంజీవి రాచర్ల రాజు అలాగే శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్ జిల్లా ఉపాధ్యక్షులు కాంపాటి రమేష్ ప్రధాన కార్యదర్శి మొగలిచెర్ల వెంకటేశ్వర్లు ప్రచార కార్యదర్శి దరిపల్లి భాస్కర్ సంయుక్త కార్యదర్శి గుమ్మడేల్లి సైదారావు సమన్వయకర్త సర్వయ్య సలహాదారులు పోలూరి పరశురాములు పోరల్ల కృష్ణ అధిక సంఖ్యలో కుమ్మరి కుల బంధువులు పాల్గొని సభను విజయవంతం చేశారు.

## క్విట్ ఇండియా స్ఫూర్తితో కార్పొరేట్ సంస్థల లూటీ నుండి దేశాన్ని, వ్యవసాయ రంగాన్ని, కార్మిక చట్టాలను కాపాడుకుందాం...

సిఐటియు, రైతు , వ్యవసాయ కార్మిక సంఘాల




**భువనగిరి, ఆగష్టు 13( ప్రభాత సూర్య ):** నాడు ఈస్ట్ ఇండియా కంపెనీ దేశ సంపదను దోసుకుతింటే నేడు మన ఇండియాలోని కార్పొరేట్ కంపెనీలు దేశ సంపదను దోసుకతింటున్నాయని ఈ దోపిడికి వ్యతిరేకంగా వ్యవసాయ రంగాన్ని , కార్మిక చట్టాలను కాపాడుకునేందుకు ఐక్యంగా ఉద్యమాలు నిర్వహిద్దామని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహ, సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు దాసరి పాండు, కల్లూరు మల్లేశం, తెలంగాణ రైస్ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డి పిలుపునిచ్చారు. మోడీ విధానాలకు వ్యతిరేకంగా నాటి క్విట్ ఇండియా స్ఫూర్తితో క్విట్ కార్పోరేటును వ్యతిరేకిస్తూ దేశవ్యాప్త నిరసనలో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు పాల్గొని మాట్లాడుతూ అమెరికా టారిఫ్ లతో బెదిరించి మన వ్యవసాయ రంగంన్ని నాశనం చేయడం కోసం సిద్ధమయ్యారని విమర్శించారు. నాడు ఈస్ట్ ఇండియా కంపెనీ నేడు అమెరికా టారిఫ్ ల లక్ష్యం ఒక్కటే మన సంపద, మన వనరులను దోసుకోవటం, ఆక్రమించుకోవటమే అని అన్నారు. మన దేశ కార్పొరేట్లు, కంపెనీలు మన సంపదను మోడీ ప్రభుత్వం అండతో కొల్లగొడుతున్నవని విమర్శించారు. ఇప్పుడు వారి కండ్లు వ్యవసాయం మీద పడ్డవని ఆగ్రో బిజినెస్ పేరుతో భూములు, వ్యవసాయ ఉత్పత్తులను, మైనింగ్ లను, ప్రాజెక్టులను, అడవులను, చివరికి మనం పీల్చే గాలిని కూడా స్వాదీనం చేసుకుంటున్నారని ఆవేదన వెలిబుచ్చారు. మన వ్యవసాయం అంటే 70 లక్షల కోట్ల రూపాయల జిడిపి అని అన్నారు. మన దేశంలోని కార్పొరేట్ కంపెనీలు ఈ ఉత్పత్తిని ఆక్రమించు కోవటానికి ప్రయత్నిస్తున్నాయని విమర్శించారు. ట్రంప్ మన వ్యవసాయ ఉత్పత్తులను ప్రజలు కొనుగోలు చేయకుండా వారి దేశ ఉత్పత్తులను మనకు ఎగుమతి చేయడానికి టారిఫ్ లతో బెదిరిస్తున్నారని అన్నారు. మన విశ్వగురుకు అమెరికను ఖండించే ధైర్యం లేదని అన్నారు. ఎందుకు అంటే మోడీ మానస పుత్రులైన అదానీ, అంబానీ లాంటి వాళ్ళు అంతర్జాతీయ దోపిడీకి వేగబాకలంటే ట్రంప్ అండ ఉండాలని చూస్తున్నారని అన్నారు. అమెరికా ఉత్పత్తులు వస్తే మన దేశ వ్యవసాయం సర్వం నాశనం అవుతుందని, రైతులతో పాటు మొత్తం గ్రామీణ ప్రజల జీవితాలు చిందర వందర అవుతాయని ఆవేదన వెలిబుచ్చారు. భూములు, ఆహార భద్రత, వనరులు, అడవులు , ఉత్పత్తులు చివరికి రాజ్యాంగ స్ఫూర్తి కూడా కంపెనీల చేతుల్లోకి వెళ్తాయని అన్నారు. నాటి ఈస్ట్ ఇండియా కంపెనీ దోపిడీని నేటి మన దేశంలోని కార్పొరేట్ కంపెనీలు పోషిస్తున్నయని అన్నారు. ఆనాడు క్విట్ ఇండియా ఉద్యమంతో బ్రిటిష్ సామ్రాజ్యాన్ని ఓడించామని నేడు అదే స్ఫూర్తితో మన కార్పొరేట్ సంస్థల దోపిడిని, అమెరికా సామ్రాజ్య వాదాన్ని ఓడించి దేశాన్ని కాపాడు కోవాలని, గ్రామలను, ప్రజలను రక్షించు కోవాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్ , సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మాయ కృష్ణ , రజక వృత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి వడ్డెబోయిన వెంకటేష్, ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా కార్యదర్శి వనం రాజు, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు ఈర్ల రాహుల్, ఐద్వా భువనగిరి మండల కార్యదర్శి కొండమడుగు నాగమణి ప్రజాసంఘాల నాయకులు యండి. బాబు, పూదరి రామచందర్, ఆడెపు వెంకటేష్, రవి, పొట్ట సునీత తదితరులు పాల్గొన్నారు.

## గణేశ నవదుర్గా మండలి నూతన కార్యవర్గం ప్రమాణస్వీకారం

**కోరుట్ల :** పట్టణంలోని త్రిశక్తి మాత దేవాలయంలో గణేశ నవదుర్గా మండలి కార్యవర్గం ప్రమాణ స్వీకారం చేశారు. ఎన్నికైన నూతన కార్యవర్గాన్ని ఎన్నికల అధికారి దగ్గుల నర్సయ్య బుధవారం ప్రమాణస్వీకారం చేయించారు. గణేశ నవదుర్గా మండలి అధ్యక్షులు కటుకం గణేష్ మాట్లాడుతూ అందరి సంపూర్ణ సహకారంతో సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని చెప్పారు. గౌరవ అధ్యక్షులు కట్ట నారాయణ మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన సభ్యులు ఆలయ అభివృద్ధికి అంకిత భావంగా కృషి చేస్తూ, ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గణేశ నవదుర్గా మండలి అధ్యక్షులు కటుకం గణేష్, ఉపాధ్యక్షులు ఎలిగేటి సుమన్, ప్రధాన కార్యదర్శి వడ్లకొండ శ్రీనివాస్, సహాయ కార్యదర్శి మామిడిపల్లి రమేష్, కోశాధికారిగా అడువాల ప్రభాకర్, ఎన్నికల అధికారి దగ్గుల నర్సయ్య, సహాయ ఎన్నికల అధికారులు సంకు అశోక్, కటుకం గంగారాం, భోగ రాజగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## కోరుట్ల కోట బురుజులను రక్షించాలని ఎంపి.అరవింద్ ను కోరిన వామపక్ష ప్రజాసంఘాల నాయకులు



**కోరుట్ల :** చారిత్రక నేపథ్యం వున్న కోరుట్ల కోట బురుజులు కోనేరు వాటి స్థలాలు అన్యాక్రాంతం అవుతూ కబ్జాదారుల కబంధహస్తల్లో బందీ అవుతున్నాయని వాటిని రక్షించాలని కోరుతూ నిజామాబాద్ ఎంపి ధర్మపురి అరవింద్ ను తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్, సిపిఐ, సిపిఎం, న్యూడెమోక్రసీ, అంబేద్కర్ సంఘాల జిల్లా నాయకులు చెన్న విశ్వనాథం, చింత భూమేశ్వర్, తిరుపతి నాయక్, భూపెల్లి నగేష్ లు కలిసి విజ్ఞప్తి చేశారు. బుధవారం నిజామాబాద్ లోని ఎంపి నివాసంలో ఎంపీ ధర్మపురి అర వింద్ ను కలిసిన నాయకులు కోరుట్ల కోట బురుజులు వాటి పుర్వాపరాలు స్థలాల రక్షణకై అనేక రకాలుగా తాము పోరాటాలు చేస్తున్నప్పటికీ లక్ష్యం నేరవేరడం లేదని వివరించారు. కొందరు స్థానిక నాయకులు రియల్టర్లతో కుమ్మక్కై దసరా ఉత్సవాలలో అనవాయితిగా వస్తున్న దుర్గాదేవి మహిషాసుర వద స్థలంతో పాటు కోట బురుజులను, కోనేరును అనుకొని వున్న స్థలాలను పాత జివోల స్థానంలో కొత్త జివోలు తీసుకవచ్చి భూములను అమ్మేసి భవిష్యత్తులో బురుజులు భూస్థాపితం చేయాలనే కుట్ర చేస్తున్నారని వాటిని తమరే కాపాడాలని స్థానిక పార్లమెంట్ సభ్యులుగా, కోరుట్ల మనవడిగా పట్టణ ప్రజలకు న్యాయం చేయాలని కొత్త జివోలను రద్దు చేసి బురుజుల స్థలాల్లో నూతన మార్కెట్, అహ్లాదకరమైన పార్కును ఏర్పాటు చేయాలని ఎంపి అరవింద్ ను కోరారు. ఈ విషయంలో ఎంపీ సానుకూ లంగా స్పందిం చారని పురవస్తు శాఖతో పాటు సంబందిత అధికారులతో మాట్లాడి న్యాయం చేస్తానని హామీ ఇచ్చినట్లు కోట బురుజుల పరిరక్షణ సమితి నాయకులు తెలిపారు.

## వర్షాకాలం దృష్ట్యా ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలి

మున్సిపల్ కమిషనర్ రవీందర్

**కోరుట్ల :** వర్షాకాలం దృష్ట్యాఇటీవల కురుస్తున్న భారీ వర్షాలు నైపద్యంలో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని కోరుట్ల మున్సిపల్ కమిషనర్ రవీందర్ అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 100 రోజుల ప్రణాళికలో భాగంగా బుధవారం మున్సిపల్ కమిషనర్ రవీందర్ వర్షాకాలం దృష్ట్యా పట్టణం లోని పలు వార్డులలోని శిథిలావస్థలో ఉన్న భవనాలను గుర్తించి అందులో ఉన్న వారిని వెంటనే ఖాళీ చేయించారు.. అలాగే రిపేరు చేసుకొనవలసినదిగా లేదా కూల్చి వేసుకో వాలని కోరారు. ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టము జరగకుండా అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ రవీందర్ మాట్లాడుతూ కోరుట్ల మున్సిపాలిటీ లో శిథిలావస్థలో ఉన్న భవనాలను వెంటనే ఖాళీ చేయించి సురక్షిత ప్రాంతానికి తరలించడం జరిగిందని తెలిపారు, రిపేరు చేసుకొనవలసినదిగా లేదా కూల్చి వేసుకోవాలని నోటిసులు జారీ చేసినట్టు తెలిపారు. కోరుట్ల మున్సిపల్ కార్యాలయంలో కలెక్టర్ ఆదేశాల మేరకు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని, కంట్రోల్ రూమ్ ఫోన్ నెంబర్ 9100039255 అత్యవసర సమయంలో సహాయం కొరకు ఈ నెంబర్ కి కాల్ చేయాలని కోరారు. ఎందుకు పట్టణ ప్రజలు సహకరించాలని కమిషనర్ కోరారు.



# గంజాయి కాల్చివేత

## పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ

**సిద్దిపేట :** పోలీస్ కమిషనరేట్ పరిధిలోని వివిధ పోలీస్ స్టేషన్ లలో 2019, 2022, 2023, 2024 మరియు 2025 సంవత్సరాలలో నమోదైన 30 కేసులలో గంజాయి పట్టుకోవడం జరిగింది. పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ. ఆధ్వర్యంలో గంజాయి డిస్ట్రయ్ కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. కమిటీ చైర్మన్ కమిషనర్ కమిటీ మెంబర్లు ఏఆర్ అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్, సిద్దిపేట ఏసిపి యం. రవీందర్ రెడ్డి, ఆధ్వర్యంలో సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ పరిధిలో 30 కేసులలో ఉన్న గంజాయిని అందాజా 21.017 కిలో గ్రామ్స్ గంజాయిని చిన్నకోడూరు మండలం మాచాపూర్ గ్రామ శివారులో ఉన్న ధర్మ అండ్ కంపెనీ బయో మెడికల్ వేస్టేజ్ ప్రాసెసింగ్ యూనిట్లోఇన్సులేటర్ లో డిస్ట్రయ్ కాల్చి వేయడం, జరిగింది. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ. గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలపై జిల్లాలో ప్రత్యేక టీమ్స్ తో నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మరియు ప్రత్యేక డాగ్స్ తో బ్లాక్ స్పాట్స్ వద్ద తనిఖీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. యువత మత్తు పదార్థాలకు బానిస కావద్దని సూచించారు డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలకు అలవాటు పడితే కుటుంబాలు మరియు జీవితాలు నాశనం అవుతాయని తల్లిదండ్రులు కూడా పిల్లలు ఎక్కడికి వెళు తున్నారు ఏం చేస్తున్నారో ఒక కన్నేసి పెట్టాలని



సూచించారు. ఆన్లైన్లో ఇంటికి ఏవైనా పార్సల్స్ వస్తే తల్లిదండ్రులు వాటిపై నిఘా ఉంచాలని తెలిపారు. గంజాయి, డ్రగ్స్, ఇతర మత్తుపదార్థాల రహిత జిల్లాగా చేయడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ డిసిపి సుభాష్ చంద్రబోస్, సిద్దిపేట ఏసిపి రవీందర్ రెడ్డి, సిసిఆర్బి ఇన్స్పెక్టర్ రామకృష్ణ, వన్ టౌన్ ఇన్స్పెక్టర్ వాసుదేవరావు, త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ విద్యాసాగర్, సిద్దిపేట రూరల్ సీఐ శ్రీను, హుస్నాబాద్ సీఐ శ్రీనివాస్, ఎస్బి ఇన్స్పెక్టర్ మొగిలి, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు పూర్ణచందర్, రాజేష్, టూ టౌన్ ఎస్ఐ ఆసిఫ్, చిన్నకోడూరు ఎస్ఐ సైఫ్ అలీ, బెజ్జంకి ఎస్ఐ సౌజన్య, మరియు పోలీస్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలి

**కరీంనగర్ :** డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం ఐదవ వార్షికోత్సవం సందర్భంగా ఎస్ ఆర్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి హాజరయ్యారు. ఇక్కడ ఎన్సిసి కేడేట్స్, విద్యార్థులతో కలిసి మాధక ద్రవ్యాలు నియంత్రణకు ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా ముందుకు సాగాలని అన్నారు.

## 6బహుజనుల ఆరాధ్య దైవం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్

జిల్లా తొలి జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత

**జగిత్యాల :** బహుజనుల ఆరాధ్య దైవం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అనిజిల్లా తొలి జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత-సురేష్ కొనియాడారు. బుధవారం పట్టణంలోని గొల్లపల్లి బైపాస్ చౌరస్తా లో శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ ఆవిష్కరణ సందర్భంగా మాజీ మంత్రి, మాజీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ రాజేశం గౌడ్, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రశేఖర్ గౌడ్, గౌడ సంఘం నాయకులతోజిల్లా తొలి జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ లతో కలిసి పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాల వేసినివాళు లర్పించారు. ఈ సంధర్భంగాజిల్లా తొలి జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ మాట్లాడుతూతెలంగాణ బహుజన ఆత్మగౌరవానికి, ధీరత్వానికి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ప్రతీకగా నిలిచారన్నారు. సబ్బండ వర్గాలకు రాజకీయ, సామాజిక సమానత్వం కోసం పాపన్న చేసిన కృషి చరిత్రలో సువర్ణాక్షరాలతో ఎప్పటికీ నిలిచి ఉంటుందని, కుల,మతాల వివక్ష లేకుండా అన్ని వర్గాలకు రాజ్యాధికారంలో భాగస్వామ్యం దక్కాలనే సమ సమాజ ప్రజాస్వామిక స్ఫూర్తితో ఆనాటి కాలంలోనే పాపన్న గౌడ్ పోరాడడం ఎంతో గొప్ప విషయం అని అన్నారు. 17వ శతాబ్దంలోనే బహుజన రాజుగా చరిత్ర పుటల్లో నిలిచిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మనందరికీ ఆదర్శం అన్నారు. 375 సంవత్సరాల క్రితమే కుల,మత జాతి విభేదాలు లేకుండా సమ సమాజ స్థాపన కోసం గొప్ప పోరాటం చేసిన గొప్ప పోరాట యోధుడు పాపన్న అని కొనియాడారు. విశ్వకీర్తిని పొందిన పాపన్న గొప్పతనాన్ని స్మరించుకునేందుకు ప్రతి ఏటా వారి జయంతి, వర్ధంతి కార్యక్రమాలను బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించిందని ఈ సందర్భంగా ఆమె గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**వనపర్తి :** రానున్న 3 రోజులు జిల్లాలో భారీ వర్షాలు కురుస్తాయని, వాతావరణ శాఖ సూచించిందని, భారీ వర్షాల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసరమైతే తప్ప ఇళ్లలో నుండి బయటికి రాకూడదని, ప్రయాణాలు వాయిదా వేసుకోవాలని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్., సూచించారు. ప్రమాద కారణాల దృష్ట్యా లోతట్టు ప్రాంతాలలో నివాసం ఉండే ప్రజలు సురక్షిత ప్రాంతాలకు చేరుకోవాలని అన్నారు. జలాశయాలు చెరువులు, కుంటలను చూడడానికి వెళ్లకూడదని, జలాశయాలు నిండు కుండలా మారి ప్రమాదాలు జరగడానికి అవకాశం ఉంటుందన్నారు. పొంగి పొర్లుతున్న వాగులను దాటడానికి ప్రయత్నించకూడదని అన్నారు. అత్యవసర సమయంలో డైల్ 100 లేదా జిల్లా పోలీస్ కంట్రోల్ రూమ్ నంబర్ 8712656739 ను సంప్రదించవ లసిందిగా సూచించారు. జిల్లా పోలీసు అధికారులు 24×7 అనుబాటులో ఉండి అప్రమత్తంగా ఉండాలని, చెరువులు కుంటలకు చూడటానికి ఎవ్వరూ వెళ్ళకుండా ప్రమాద సూచిక బోర్డ్ లను ఏర్పాటు చేసే విధంగా చూడాలన్నారు. ఎస్సైలు. ప్రత్యేకంగా తమ తమ ఏరియాలో ఉన్న చెరువులు కుంటలను సందర్శించి, ప్రమాద అంచున ఉన్న ఆనకట్టల సమాచారం అందించాలని ఎస్పీ అన్నారు.

## మాదక ద్రవ్యాలను నిరోదించడంలో ప్రతి ఒక్కరు బాగస్వాములు కావాలి

జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో మాదక ద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ

**జగిత్యాల :** మాదకద్రవ్యాల వ్యతిరేక పోరాటం కేవలం ఒక వ్యక్తిగత బాధ్యత మాత్రమే కాక, సామాజిక కర్తవ్యంగా గుర్తిస్తూ, మాదకద్రవ్యాల రహిత సమాజం నిర్మాణం కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వ సంకల్పం మేరకు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు బుధవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో మాదక ద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాదక ద్రవ్యాల పై జరుగుతున్న పోరాటంలో క్రియశిలా భాగస్వామి అవుతానని, డ్రగ్స్ రహిత జీవనశైలిని అనుసరిస్తూ, నాతో పాటు ఏ ఒక్కరూ డ్రగ్స్ బారిన పడకుండా ఉండడానికి కృషి చేస్తానని, డ్రగ్స్ అమ్మకం, కొనుగోలు, మరియు అక్రమ రవాణా చేసే వ్యక్తుల సమాచారాన్ని సంబంధిత అధికారులకు తెలియజేస్తాను అని డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా సాగుతున్న తెలంగాణ ప్రభుత్వ సంకల్పంలో భాగస్వామిని అవుతానని ప్రతిజ్ఞ చేశారు .అంతకుముందు కలెక్టరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మాదకద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ కార్యక్రమంలో కలెక్టర్ సత్య ప్రసాద్ తో కలిసి జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో శశికళా,డీసీఆర్బీ,ఎస్బీ,ఐటీ కోర్ ఇన్స్పెక్టర్ లు శ్రీనివాస్,ఆరీఫ్ అలీ ఖాన్, రఫిక్ ఖాన్,ఆర్ఐ లు కిరణ్ కుమార్, సైదులు,ఇతర పోలీసు అధికారులు పోలీస్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు

# బిజినెస్

# 'గూగుల్ పిక్సెల్ 8ఎ'పై భారీ ఆఫర్

కొత్త స్మార్ట్‌ఫోన్ కొనుగోలు చేయాలనుకునే వారికి ఇది నిజంగా శుభవార్త. ప్రముఖ టెక్ కంపెనీ గూగుల్ నుంచి వచ్చిన తాజా మోడల్ పిక్సెల్ 8ఎ ఇప్పుడు ఆకర్షణీయమైన ధరకు లభిస్తోంది. ఫ్లిప్‌కార్ట్ ప్రకటించిన ఈ ఆఫర్‌తో, మార్కెట్లో అత్యుత్తమ ఫీచర్లతో ఉన్న ఈ స్మార్ట్‌ఫోన్‌ను ఊహించని తక్కువ ధరకే సొంతం చేసుకోవచ్చు. సాధారణంగా గూగుల్ పిక్సెల్ 8ఎ (128+దీ వేరియంట్) మార్కెట్లో ధర రూ. 52,999. అయితే, ఫ్లిప్‌కార్ట్ ప్రస్తుతం ఏకంగా రూ. 15,000 ఫ్లాట్ డిస్కౌంట్ అందిస్తోంది. దీంతో ఈ ఫోన్ ధర రూ. 37,999కు తగ్గింది.ఫ్లిప్‌కార్ట్ ఆఫర్‌కు తోడు, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ క్రెడిట్ కార్డు ఈఎంఐ లావాదేవీల ద్వారా కొనుగోలు చేసే కస్టమర్లకు మరొక రూ. 7,000 తగ్గింపు లభిస్తుంది. ఈ రెండు ఆఫర్లను కలిపితే, పిక్సెల్ 8ఎ ధర కేవలం రూ. 30,999కు చేరింది. కొనుగోలుదారుల సౌలభ్యం కోసం ఫ్లిప్‌కార్ట్, ఎంపిక చేసిన బ్యాంక్ క్రెడిట్ కార్డులపై ఆరు నెలల నోకాస్ట్ ఇువీ× సదుపాయం అందిస్తోంది. దీని ద్వారా కస్టమర్లు వడ్డీ లేకుండా సులభంగా చెల్లింపులు చేయవచ్చు.మీ పాత స్మార్ట్‌ఫోన్‌ను ఎక్స్‌చేంజ్ చేయడం ద్వారా, గరిష్టంగా రూ. 33,000 వరకు అదనపు తగ్గింపు పొందవచ్చు. ఈ విలువ మీ పాత ఫోన్ బ్రాండ్, మోడల్, కండిషన్‌పై ఆధారపడి ఉంటుంది. పాత ఫోన్ మంచి కండిషన్‌లో ఉంటే, కొత్త పిక్సెల్ 8ఎను మరింత తక్కువ ధరకు సొంతం



చేసుకోవచ్చు.గూగుల్ పిక్సెల్ 8ఎ స్మార్ట్‌ఫోన్ అద్భుతమైన ఫీచర్లతో వినియోగదారులను ఆకట్టుకుంటోంది. ఈ ఫోన్‌లో 6.1 అంగుళాల ఫుల్ హెచ్‌డీ ప్లస్ డిస్‌ప్లే, 120 హెచ్‌జడ్ రిఫ్రెష్ రేట్, 2,000 నిట్స్ పీక్ బ్రైట్‌నెస్ ఉన్నాయి. డిస్‌ప్లే రక్షణ కోసం కార్నింగ్ గొరిల్లా గ్లాస్ 3ని ఉపయోగించారు. గూగుల్ సొంత టెన్సర్ జీ3 చిప్‌సెట్‌తో పనిచేసే ఈ ఫోన్‌లో 8 జీబీ ర్యామ్, 128, 256 జీబీ స్టోరేజ్ ఆప్షన్లు ఉన్నాయి.గూగుల్ పిక్సెల్ ఫోన్లంటేనే కెమెరాలకు పెట్టింది పేరు. దీనికి తగ్గట్టుగానే, ఈ ఫోన్‌లో 64 మెగాపిక్సెల్ ప్రధాన కెమెరా, 13 మెగాపిక్సెల్ అల్ట్రావైడ్ లెన్స్‌తో కూడిన డ్యూయల్ రియర్ కెమెరా సెటప్ ఉంది.

## బీమాను అందరికీ చేర్చడమే లక్ష్యం



దేశంలో ప్రతీ ఒక్కరికీ జీవిత బీమాను చేర్చాలని నిర్దేశించుకున్నామని ప్రభుత్వ రంగంలోని లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎల్ఐసీ) ఎండీ, సీఈఓ ఆర్ దొరైస్వామి తెలిపారు. 2047 నాటికి అందరికీ బీమా లక్ష్యంగా పెట్టుకున్నామని మంగళ వారం ఓ ఆంగ్ల మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో దొరైస్వామి తెలిపారు. సెప్టెంబర్‌తో ముగియనున్న రెండో త్రైమాసికంలో పాలసీల విక్రయాల్లో మరింత వృద్ధి నమోదు కానుందన్నారు. ప్రస్తుత 2025-26 ఆర్థిక సంవత్సరం ప్రీమియంలో రెండంకెల వృద్ధిని సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. కొత్త ఉత్పత్తులను ప్రవేశపెట్టడం, నాన్-పార్టిసిపేటింగ్ ఉత్పత్తులపై దృష్టి సారించడం ద్వారా ఈ లక్ష్యాన్ని సాధించనున్నామని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. 2025 మార్చితో ముగిసిన ఆర్థిక సంవత్సరంలో ఎల్ఐసి పాలసీ అమ్మకాల ప్రీమియం 9.45 శాతం వద్ధితో రూ.54,238 కోట్లకు చేరింది. ఇది 2024-25లో రూ.49,543 కోట్లుగా ఉంది. 2026 జూన్‌తో ముగిసిన మొదటి త్రైమాసికంలో కొత్త బిజినెస్ ప్రీమియం (ఎన్‌సీపీ)19.78 శాతం పెరిగి రూ.11,337 కోట్లకు చేరింది. 2026 మార్చి నాటికి ఐదారు కొత్త ఉత్పత్తులను ప్రవేశపెట్టాలని ఎల్ఐసీ లక్ష్యంగా పెట్టుకుంది. అదే విధంగా కృత్రిమ మేధా (ఏఐ)ను పాలసీ సేవలు, క్లెయిమ్ ప్రాసెసింగ్‌లో ఉపయోగించుకోవాలని ఎల్ఐసి యోచిస్తోంది. గడిచిన జూన్ త్రైమాసికం లో ఎల్ఐసీ నికర లాభాలు 9.61 శాతం పెరిగి రూ.10,461 కోట్లుగా చోటు చేసుకుంది. మొత్తం ప్రీమియం ఆదాయం 15.27 శాతం వృద్ధితో రూ.1.14 లక్షల కోట్లకు చేరింది.

## ఇండిగోకు డీజీసీఏ షోకాజ్ నోటీసులు



విమానాల్లో భద్రత, సిబ్బంది వ్యవహారాలపై కఠినంగా వ్యవహరిస్తున్న డైరెక్టరైట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్(డీజీసీఏ) అందులో భాగంగా ఇండిగోకు తాజా షోకాజ్ నోటీసులు జారీ చేసింది. దాదాపు 1,700 మంది పైలట్లకు నిర్వహించిన సిమ్యులేటర్ శిక్షణలో లోపాలున్నాయని ఆరోపిస్తూ ఏవియేషన్ రెగ్యులేటర్ ఇండిగోకు ఈ నోటీసులు ఇచ్చింది. గత నెలలో ఎయిర్‌లైన్ సంస్థ నుంచి వచ్చిన రికార్డులు, నివేదికలను పరిశీలించిన తర్వాత ఈ నిర్ణయం తీసుకున్నట్టు మంగళవారం డీజీసీఏ అధికారులు తెలిపారు. దీనికి సంబంధించి ఇండిగో నుంచి ఎలాంటి ప్రకటన వెలువడలేదు. కమాండ్, ఫస్ట్ ఆఫీసర్ పైలట్‌లతో సహా దాదాపు 1,700 మంది పైలట్‌లకు కేటగిరీ సీ లేదా క్రిటికల్ ఎయిర్‌ఫీల్డ్ శిక్షణ అర్హత లేని సిమ్యులేటర్లతో నిర్వహించారని డీజీసీఏ కనుగొంది. పైలట్‌లు శిక్షణ పొందిన కాలికట్, లేహ్, ఖాట్మండు వంటి కొన్ని విమానాశ్రయాలలోని సిమ్యులేటర్లు కార్యకలాపాలకు అర్హత లేనివని కూడా డీజీసీఏ గుర్తించింది. టేబుల్ టాప్ రన్‌వే ఉన్న కాలికట్ లాంటి కొన్ని విమానాశ్రయాలు విమాన కార్యకలాపాల నిర్వహణకు అదనపు అవసరాలు కావాల్సి ఉందని పేర్కొంది.

## తగ్గుముఖం పట్టిన బంగారం ధరలు



గత మూడు రోజుల నుంచి బంగారం ధరలు తగ్గుముఖం పట్టాయి. బంగారం బార్ల దిగుమతులపై అమెరికా సుంకాలు విధించబోతుందనే వార్తలతో బులియన్ మార్కెట్లో +శీశ్రీం ధరలు ఆ మధ్య ఒక్కసారిగా పెరిగాయి. అయితే ట్రంప్ ఎటువంటి సుంకాలు విధించడం లేదని చెప్పడంతో పసిడి ధరలు ఒక్కసారిగా పతనమయ్యాయి. +శీశ్రీం మీద సుంకాలు లేకపోవడంతో పెట్టుబడిదారులు బంగారం నుంచి తమ పెట్టుబడులను వెనక్కి తీసుకున్నారు. ఇతర ఆస్తుల వైపు వాటిని మళ్లించారు. ఈ నేపథ్యంలో బంగారం ధరలు తగ్గుముఖం పట్టాయి. ఈ రోజు 100 గ్రాముల +శీశ్రీం ధర రూ.100 తగ్గింది. భారత్-అమెరికా దేశాల మధ్య సుంకాల వార్ దెబ్బకి బంగారం ధరల్లో మార్పులు చోటు చేసుకుంటున్నాయి. ఆగస్టు తొలి వారంలో 10 గ్రాముల ధర దాదాపు రూ. 6 వేలకు పైగానే పెరిగింది. తాజాగా పసిడి నేల చూపులు చూస్తోంది. వచ్చే పండుగ సీజన్ నేపథ్యంలో %+శీశ్రీం% ధరలు ఇంకా తగ్గే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. పరిశీలిస్తే..24 క్యారట్ల గ్రాము బంగారం రూపాయి తగ్గింది. ప్రస్తుతం గ్రాము బంగారం ధర రూ.10,139 వద్ద ట్రేడ్ అవుతోంది. ఇక 22 క్యారట్ల గ్రాము బంగారం ధర 9,294 వద్ద ట్రేడ్ అవుతోంది. ఇక 18 క్యారట్ల గ్రాము బంగారం ధర రూ.7,604 వద్ద ట్రేడ్ అవుతోంది. 100 గ్రాముల 24 క్యారెట్ల బంగారం రూ.100 తగ్గి రూ. 10,13,900 వద్ద ట్రేడ్ అవుతోంది. అలాగే 22 క్యారట్ల బంగారం ధర 100 గ్రాములు రూ.100 తగ్గి రూ. 9,29,400 వద్ద ట్రేడ్ అవుతోంది. 18 క్యారట్ల బంగారం ధర రూ.100 తగ్గి 100 గ్రాములు రూ.7,60,400 వద్ద ట్రేడ్ అవుతోంది. విజయవాడ విషయానికి వస్తే..10 గ్రాముల 24 క్యారట్ల బంగారం ధర రూ.1,01,390 దగ్గర ట్రేడ్ అవుతోంది. అలాగే 10 గ్రాముల 22 క్యారట్ల బంగారం ధర రూ.92,940 పలుకుతోంది. ఇక 10 గ్రాముల 18 క్యారట్ల బంగారం ధర రూ.76,040 గా నమోదైంది. చెన్నైలో బంగారం ధరలను పరిశీలించినట్లయితే 10 గ్రాముల 24 క్యారట్ల బంగారం ధర రూ.1,01,390 దగ్గర ట్రేడ్ అవుతోంది. ముంబైలో బంగారం ధరలను పరిశీలించినట్లయితే 10 గ్రాముల 24 క్యారట్ల బంగారం ధర రూ.1,01,390 దగ్గర ట్రేడ్ అవుతోంది. అలాగే 10 గ్రాముల 22 క్యారట్ల బంగారం ధర రూ.92,940 పలుకుతోంది.

## 4 శాతం తగ్గిన ప్రత్యక్ష పన్ను వసూళ్లు

ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు నికర ప్రత్యక్ష పన్ను వసూళ్లు 3.95 శాతం తగ్గి రూ.6.64 లక్షల కోట్లకు చేరుకున్నాయని మంగళవారం విడుదల చేసిన ప్రభుత్వ గణాంకాలు వెల్లడించాయి.గత ఆర్థిక సంవత్సరం (2024-25) ఇదే కాలంలో సేకరించిన రూ.6.91 లక్షల కోట్ల వసూళ్లు జరిగాయి. అధిక రీఫండ్‌ల కారణంగానే వసూళ్లలో క్షీణత నమోదైందని ప్రభుత్వం తెలిపింది. మొత్తం వసూళ్లలో నికర కార్పొరేట్ పన్ను వసూళ్లు దాదాపు రూ.2.29 లక్షల కోట్లు కాగా, కార్పొరేట్ యేతర పన్ను వసూళ్లు రూ.4.12 లక్షల కోట్లుగా నమోదయ్యాయి. ఏప్రిల్ 1 నుంచి ఆగస్టు 11 మధ్య సెక్యూరిటీస్ లావాదేవీల పన్ను (ఎస్‌టీటీ) వసూళ్లు రూ.22,362 కోట్లు ఉన్నాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు జారీ చేసిన వాపసులు 10 శాతం పెరిగి రూ.1.35 లక్షల కోట్లకు చేరుకున్నాయి. సమీక్షించిన కాలంలో స్థూల వసూళ్లు (రీఫండ్‌లకు ముందు) రూ.7.99 లక్షల కోట్లుగా ఉన్నాయి. ఇది గత సంవత్సరం ఇదే కాలంలో వచ్చిన రూ.8.14 లక్షల కోట్ల కంటే 1.87 శాతం తగ్గింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి (2025-26) ప్రభుత్వం ప్రత్యక్ష పన్ను వసూళ్లు రూ.25.20 లక్షల కోట్లు వస్తాయని అంచనా వేసింది, ఈ మొత్తం క్రితం ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే 12.7 శాతం ఎక్కువ.

# స్పోర్ట్స్

## ఐపీఎల్-2025లో అట్టర్ ప్లాప్.. కట్ చేస్తే!


# టీమిండియా లెజెండ్‌పై వేటు?

ఐపీఎల్-2026 సీజన్‌కు ముందు లక్నో సూపర్ జెయింట్స్ సపోర్ట్ స్టాఫ్‌లో కీలక మార్పులు చోటు చేసుకోనున్నాయి. ఆ జట్టు మెంటార్, టీమిండియా పేస్ బౌలింగ్ దిగ్గజం జహీర్ ఖాన్‌పై వేటు వేసేందుకు లక్నో యాజమాన్యం సిద్ధమైనట్లు తెలుస్తోంది. గత ఐపీఎల్ సీజన్‌లో లక్నో దారుణ ప్రదర్శన కనబరిచింది. వరుసగా రెండో సీజన్‌లోనూ ప్లే ఆఫ్స్‌కు చేరడంలో లక్నో విఫలమైంది. 14 మ్యాచ్‌లలో కేవలం ఆరింట మాత్రమే విజయం సాధించిన సూపర్ జెయింట్స్.. పాయింట్ల పట్టికలో ఏడో స్థానంతో సరిపెట్టుకుంది. కాగా ఐపీఎల్-2024 సీజన్‌కు ముందు గౌతమ్ గంభీర్ కోల్‌కతా నైట్‌రైడర్స్ ఫ్రాంచైజీతో జత కట్టిన తర్వాత లక్నో కోచింగ్ స్టాఫ్‌లో జహీర్ చేరాడు. ఆ ఏడాది సీజన్‌నూ లక్నో ఏడో స్థానంతో ముగించింది. జహీర్ మెంటార్‌గా ఉంటూనే లక్నో బౌలింగ్ కోచ్ బాధ్యతలు కూడా నిర్వర్తించాడు. అయితే జాక్ మెంటార్‌షిప్ పట్ల లక్నో మెనేజ్‌మెంట్ ఆసంతృప్తితో ఉన్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఈ క్రమంలో అతడికి వీడ్కోలు పలికి మరొకరిని నియమించాలని సూపర్ జైంట్స్ ఫ్రాంఛైజీ భావిస్తున్నట్లు పలు రిపోర్ట్‌లు పేర్కొంటున్నాయి. ఇప్పటికే లక్నో కొత్త బౌలింగ్ కోచ్ అరుణ్ భరత్ ఎంపికయ్యాడు.




త్వరలో కొత్త మెంటార్‌ను కూడా లక్నో నియమించనుంది. అంతేకాకుండా ఆర్‌పీఎస్‌జీ గ్రూపు ఆధ్వర్యంలో ఉన్న అన్ని జట్లను పర్యవేక్షించేందుకు కొత్త క్రికెట్ డైరెక్టర్‌ను కూడా నియమించేందుకు సంజీవ్ గోయెంకా సిద్ధమైనట్లు తెలుస్తోంది. మరోవైపు భారీ అంచనాలు పెట్టుకున్న లక్నో కెప్టెన్ రిషబ్ పంత్ సైతం రాణించలేకపోయాడు. ఒక సెంచరీ, హాఫ్ సెంచరీ మినహా మిగితా మ్యాచ్‌లలో పంత్ విఫలమయ్యాడు. కాగా పంత్‌ను రూ. 27 కోట్ల రికార్డు ధరకు లక్నో ఫ్రాంచైజీ సొంతం చేసుకుంది.జ

## 34 ఏళ్ల తర్వాత.. పాకిస్థాన్‌పై వన్డే సిరీస్ నెగ్గిన వెస్టిండీస్




ట్రినిడాడ్: పాకిస్థాన్‌తో జరిగిన వన్డే సిరీస్‌ను వెస్టిండీస్ సొంతం చేసుకున్నది. మూడో వన్డేలో 202 రన్స్ భారీ తేడాతో విజయం నమోదు చేసింది. విండీస్ ఫాస్ట్ బౌలర్ జేడన్ సీల్స్ ఆరు వికెట్లు తీసుకోగా, కెప్టెన్ శాయ్ హెూప్ అజేయ సెంచరీతో ఆకట్టుకున్నాడు. దీంతో వన్డే సిరీస్‌ను 2-1 తేడాతో విండీస్ కైవసం చేసుకున్నది. 1991 తర్వాత అంటే.. 34 ఏళ్ల తర్వాత పాక్‌తో జరిగిన వన్డే సిరీస్‌ను విండీస్ గెలుచుకున్నది. మూడో వన్డేలో ఫస్ట్ బ్యాటింగ్ చేసిన వెస్టిండీస్ నిర్ణీత ఓవర్లలో ఆరు వికెట్లు కోల్పోయి 294 రన్స్ చేసింది. విండీస్ జట్టులో కెప్టెన్ హెూప్ 120 రన్స్ చేసి అజేయంగా నిలిచాడు. అతని ఇన్నింగ్స్‌లో 10 ఫోర్లు, అయిదు సిక్సర్లు ఉన్నాయి. విండీస్ బ్యాటర్లలో రోస్టన్ ఛేజ్ 36, జస్టిన్ గ్రీవ్స్ 43 రన్స్ చేశారు. పాక్ బౌలర్లలో నసీమ్ షా, అబ్రార్ అహ్మద్ రెండేసి వికెట్లు తీసుకున్నారు. 295 టార్గెట్‌తో బరిలోకి దిగిన పాకిస్థాన్‌కు విండీస్ ఫాస్ట్ బౌలర్ జేడన్ సీల్స్ షాకిచ్చాడు. నిప్పులు చెరిగే వేగంతో అతను బంతులు విసిరాడు. దీంతో పాక్ బ్యాటర్లు తడబడ్డారు. కేవలం 92 పరుగులకే ఆ జట్టు ఆలౌటైంది. విండీస్ 42 ఓవర్లలో 184 రన్స్ చేసి ఆరు వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. అయితే ఆ సమయంలో హెూప్, గ్రీవ్స్ భారీ షాట్లతో అలరించారు. ఆ ఇద్దరూ చివరి 8 ఓవర్లలో 110 రన్స్ చేశారు. వన్డేల్లో హెూప్ 18వ సెంచరీ నమోదు చేవాడు. అత్యధిక వన్డే సెంచరీలు చేసిన మూడవ విండీస్ బ్యాటర్‌గా నిలిచాడతను. అత్యధిక సెంచరీలు చేసిన బ్యాటర్లలో క్రిస్ గేల్ 25, బ్రియాన్ లారా 19 ఉన్నారు.

## 2030 కామన్వెల్త్ గేమ్స్ నిర్వహించేందుకు భారత్ బిడ్!

2030 కామన్వెల్త్ క్రీడలను నిర్వహించడానికి భారత ఒలింపిక్ సంఘం అధికారికంగా ఆమోదం తెలిపింది. 2030 కామన్వెల్త్ క్రీడలకు అహ్మదాబాద్ వేదికగా నిర్వహించేందుకు బిడ్‌ను సిద్ధం చేస్తుండగా.. బుధవారం జరిగిన ప్రత్యేక సర్వసభ్య సమావేశంలో ఏకగ్రీవంగా నిర్ణయం తీసుకున్నారు. వాస్తవానికి పోటీ నుంచి కెనడా తప్పుకోవడంతో భారత్‌కు అవకాశాలు పెరిగాయి. ఇప్పటికే ఆసక్తిని వ్యక్తం చేసిన భారత్.. బిడ్ పత్రాలను ఈ నెల 31లోగా అందజేయాల్సి ఉంది. మెగా ఈవెంట్‌కు అయ్యే ఖర్చులన్నింటినీ భారత ప్రభుత్వమే భరిస్తుందని ఐవోసీ స్పష్టం చేసింది. సమావేశం అనంతరం ఐవోసీ సంయుక్త కార్యదర్శి కల్యాణ్ చౌబే మాట్లాడుతూ కామన్వెల్త్ క్రీడలకు సంబంధించి జనరల్ హౌస్ ప్రతిపాదనలను ఏకగ్రీవంగా ఆమోదం తెలిపిందని చెప్పారు. సన్నాహకాలను వేగవంతం చేయనున్నట్లు పేర్కొన్నారు. ఇటీవల కామన్వెల్త్ స్పోర్ట్ గేమ్స్ డైరెక్టర్ డారెన్ హాల్ నేతృత్వంలోని బృందం అహ్మదాబాద్‌లోని క్రీడా వేదికలను పరిశీలించడంతో పాటు గుజరాత్ రాష్ట్ర ప్రభుత్వ అధికారులతోనూ సమావేశమైన విషయం తెలిసిందే. మరోసారి ప్రతినిధి బృందం సైతం ఈ నెలలో పర్యటించనున్నది. ఈ నెల చివరలో కామన్వెల్త్ క్రీడల ప్రతినిధి బృందం అహ్మదాబాద్‌కు చేరుకుంటుందని భావిస్తున్నారు. నవంబర్ చివరి వారంలో గ్లాస్గోలో జరిగే కామన్వెల్త్ క్రీడల జనరల్ అసెంబ్లీ ఆతిథ్య దేశాన్ని నిర్ణయిస్తుంది. వచ్చే ఏడాది గ్లాస్గో వేదికగా జరుగనున్న క్రీడల తరహాలో కాకుం డా.. 2030 పూర్తిస్థాయిలో క్రీడలను నిర్వహించనున్నట్లు ఐవోసీ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యుడు రోహిత్ రాజ్‌పాల్ పేర్కొన్నారు. షూటింగ్, ఆర్చరీ, రెజ్లింగ్ తదితర క్రీడలతోపాటు కబడ్డీ, ఖోఖో పోటీలను సైతం ఈ క్రీడల్లో చేర్చాలని



యోచిస్తున్నట్లు చెప్పుకొచ్చారు. భారత్ గతంలోనూ కామన్వెల్త్ గేమ్స్‌ను నిర్వహించిన విషయం తెలిసిందే. 2010లో ఢిల్లీ వేదికగా విజయవంతంగా నిర్వహించింది.



# నిధి అగర్వాల్‌కు ప్రభాస్ సర్‌ప్రైజ్.. అదేంటో తెలుసా?

టాలీవుడ్ రెబల్ స్టార్ ప్రభాస్ ఆహార ప్రియుడని మనకు తెలిసిందే. అంతేకాదు.. అతిథులకు మర్యాద చేయడంలో ఇంకా ముందుంటారు. అది సెట్‌లో అయినా.. ఇంట్లో అయినా సరే కడుపునిండా భోజనం పెట్టే పంపిస్తాడు. అలా ఇప్పటికే షూటింగ్స్‌తో పాటు పలువురు సెలబ్రిటీలకు సైతం భోజనాలు ఏర్పాటు చేస్తుంటారు. తాజాగా హరిహర వీరమల్లు హీరోయిన్ నిధి ?అగర్వాల్‌కు భోజనం పంపించారు మన ప్రభాస్. ఈ విషయాన్ని సోషల్ మీడియా వేదికగా పంచుకుంది. ఈ సందర్భంగా ప్రభాస్ పెద్దమ్మ శ్యామలాదేవికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది. అలాగే ప్రభాస్‌తో పాటు వంశీకి ధన్యవాదాలు అంటూ ట్వీట్ చేసింది. ఆంధ్ర వంటకాలతో పాటు అద్భుతమైన మీల్స్ దొరికాయని సంతోషం వ్యక్తం చేసింది. ప్రభాస్ హీరోగా వస్తోన్న రొమాంటిక్ హారర్ ఫిల్మ్ ది రాజాసాబ్‌లో నిధి అగర్వాల్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ చిత్రానికి మారుతి దర్శకత్వం వహిస్తున్నారు. ఇప్పటికే ఈ మూవీ పలుసార్లు వాయిదా పడుతూ వస్తోంది. ఇటీవల టీజర్ రిలీజ్ చేసిన మేకర్స్.. ది రాజాసాబ్ విడుదల తేదీని ఫిక్స్ చేశారు. ఈ ఏడాది డిసెంబర్ 5 థియేటర్లలో సందడి చేయనుందని ప్రకటించారు. ఈ చిత్రంలో నిధి అగర్వాల్‌తో పాటు రిద్ధి కుమార్, మాళవిక మోహన్ కథానాయికలుగా నటిస్తున్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై టీజీ విశ్వప్రసాద్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇటీవలే ఏపీకి ప్రభుత్వ కారులో నిధి అగర్వాల్ ప్రయాణించారు. ఓ ప్రైవేట్ ఈవెంట్‌కు వెళ్లిన నిధి అగర్వాల్‌కు ఏకంగా ఆన్ గవర్నమెంట్ డ్యూటీ అని బోర్డ్ ఉన్న కారులో వెళ్లారు. ఈ వీడియో కాస్తా సోషల్ మీడియాలో వైరల్ కావడంతో ప్రభుత్వంపై పెద్దఎత్తున విమర్శలొచ్చాయి. ఆ తర్వాత ఆ కారు ఏర్పాటులో తన ప్రమేయం లేదంటూ క్లారిటీ ఇస్తూ లేఖను పోస్ట్ చేసింది. గతనెల రిలీజైన హరిహర వీరమల్లులో హీరోయిన్‌గా నిధి అగర్వాల్ కనిపించింది.



# అమ్మాయి సినిమా చేయడం అంత ఈజీ కాదంటూ ఏడ్చేసిన హీరోయిన్

హీరోయిన్ అనుపమ పరమేశ్వరన్ లేటెస్ట్ మూవీ పరదా ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు రెడీ అయింది. సినిమా బండి ఫేమ్ ప్రవీణ్ కండ్రేగుల డైరెక్ట్ చేసిన ఈ చిత్రం ఆగస్టు 22న విడుదల కానుంది. ఈ క్రమంలో ఇప్పటికే ప్రమోషన్స్ మొదలుపెట్టారు. మంగళవారం నాడు విజయవాడలో జరిగిన పరదా ఈవెంట్‌లో అనుపమ కన్నీళ్లు పెట్టుకుంది. ఎన్నో కష్టాలను ఎదుర్కొని పూర్తి చేసిన సినిమా పరదా. దయచేసి ఈ సినిమాకు సపోర్ట్ చేయండి అంటూ కన్నీళ్లు పెట్టుకుంది. ఎందుకిలా ఎమోషనల్ అవుతున్నారన్న ప్రశ్నకు.. ఒక సినిమా చేయడం అంత ఈజీ కాదు. అందులోనూ ఒకమ్మాయి సినిమా చేసి ముందుకు రావడం అంత సులువేమీ కాదు. మూవీ చేయడానికన్నా దాన్ని రిలీజ్ చేయడానికే ఎక్కువ కష్టపడాల్సి వస్తోంది. నా సినిమా కాబట్టి చూడమని చెప్పడం లేదు. నేను చేసిన సినిమాల్లోనే సగం నాకు నచ్చవు. విమర్శిస్తూ ఉంటాను. కానీ, ఈ మూవీలో నేను విమర్శించడానికేం లేదు అంటూ ఏడ్చేసింది.



# సీక్రెట్స్ రివీల్ చేయకండి: హృతిక్, ఎన్టీఆర్ రిక్వెస్ట్

ఎన్టీఆర్, హృతిక్ రోషన్‌లు కలిసి నటించిన వార్ 2 చిత్రం మరికొన్ని గంటల్లో(ఆగస్ట్ 14) ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. యశ్ రాజ్ ఫిల్మ్స్ బ్యానర్ మీద ఆదిత్య చోప్రా నిర్మించిన ఈ చిత్రానికి అయాన్ ముఖర్జీ దర్శకత్వం వహించారు. ఇప్పటి వరకు రిలీజ్ చేసిన టీజర్, ట్రైలర్‌లు 'వార్ 2' మీద అంచనాలు పెంచేసిన సంగతి తెలిసిందే. మరికొన్ని గంటల్లో సినిమా రిలీజ్ అవుతుండడంతో అభిమానులకు స్పాయిలర్‌ల గురించి హీరోలు రిక్వెస్ట్ చేశారు. "'వార్ 2' సినిమాను ఎంతో ప్రేమతో, ఎంతో కష్టపడి తెరకెక్కించాం. ఎంతో ప్యాషన్‌తో చేసిన ఈ మూవీ ఆడియెన్స్ ముందుకు రాబోతోంది. ఈ సినిమాటిక్ దృశ్యాన్ని ఎక్స్‌పీరియెన్స్ చేయడానికి అందరూ థియేటర్లలోనే సినిమాను చూడండి. దయచేసి సినిమాలోని సీక్రెట్లు, ట్విస్ట్‌లను రివీల్ చేయకండి. స్పాయిలర్‌లను ఆపండి. ఇది మీడియా, ప్రేక్షకులు, అభిమానులను మేం రిక్వెస్ట్ చేస్తున్నాము' అని అన్నారు. 'మీరు (అభిమానులు) 'వార్ 2'ని మొదటిసారి చూసినప్పుడు అనుభవించినంత ఆనందం, థ్రిల్, వినోదాన్ని మిగతా వారు కూడా అనుభవించాలి. స్పాయిలర్లు సీక్రెట్లు, ట్విస్టులు రివీల్ చేయడం వల్ల మిగతా వాళ్లకు ఆ అనుభూతి, అనుభవం ఉండదు. దయచేసి 'వార్ 2' కథను రహస్యంగా ఉంచండి' అని ఎన్టీఆర్ తెలిపారు.

# నా లక్ష్యం స్టార్ అవడం కాదు.. మిరాయి హీరో తేజ సజ్జా ఇంట్రెస్టింగ్ కామెంట్స్



హనుమాన్ సినిమాతో పాన్ ఇండియా స్థాయిలో స్టార్‌డమ్ సంపాదించుకున్నాడు యంగ్ యాక్టర్ తేజ సజ్జా ఈ టాలెంటెడ్ యాక్టర్ మరోసారి సిల్వర్ స్క్రీన్‌పై మ్యాజిక్ చేసేందుకు మిరాయి సినిమాతో ప్రేక్షకుల ముందుకొస్తున్నాడని తెలిసిందే. పాన్ ఇండియా అడ్వెంచరస్ మూవీ మిరాయికి కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ చిత్రంలో ఢిల్లీ బ్యూటీ రితికా నాయక్ ఫీమేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. మంచు మనోజ్ కీలక పాత్ర పోషిస్తున్నాడు. ఈ మూవీని 2025 సెప్టెంబర్ 5న పలు భాషల్లో గ్రాండ్‌గా విడుదల చేయనున్నారు. ఈ నేపథ్యంలో ఈ మూవీకి సంబంధించి ఇప్పటికే ప్రమోషన్స్ షురూ అయ్యాయి. ప్రమోషన్స్‌లో భాగంగా ఈవెంట్స్, ఇంటర్వ్యూల్లో పాల్గొంటున్నాడు తేజ సజ్జా. అయితే ఓ ఇంటర్వ్యూలో ఆసక్తికర విషయం చెప్పి అందరినీ షాక్‌కు గురిచేశాడు. తేజ సజ్జా తన లక్ష్యం స్టార్ అవడం కాదన్నాడు. మెగాస్టార్లు దశాబ్దాలుగా తయారవుతారని తేజ సజ్జా అభిప్రాయపడ్డాడు. హనుమాన్ తర్వాత నా లక్ష్యాలు మారిపోయాయి. నేను ఓ స్టార్ అవాలనుకోవడం లేదు. నాకు ప్రత్యేకించి యువ ప్రేక్షకులపై ప్రభావం చూపించే సినిమాలు తీయాలనుంది. ఇంకో 15-20 సంవత్సరాల తర్వాత కూడా జనాలు నన్ను జాంబిరెడ్డి యాక్టర్‌గానే గుర్తుంచుకుంటారని చెప్పుకొచ్చాడు. ఇప్పుడీ కామెంట్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి. మిరాయి చిత్రాన్ని పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వప్రసాద్ తెరకెక్కిస్తుండగా.. గౌరా హరి సంగీతం అందిస్తున్నారు. ఈ చిత్రాన్ని 2డీ, 3డీ వెర్షన్లలో ప్రపంచవ్యాప్తంగా వివిధ భాషల్లో గ్రాండ్‌గా విడుదల కానుందని వస్తున్న వార్తలపై మేకర్స్ నుంచి క్లారిటీ రావాల్సి ఉంది. మేకర్స్ ఇప్పటికే షేర్ చేసిన మిరాయి టైటిల్ గ్లింప్స్ వీడియోకు మంచి స్పందన వస్తోంది.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G.
Owned by Makam Gangadhar and Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Thirumala Nagar Colony, Opp: Amberpet Police Line, Hyderabad - 500 013T.G.
H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. TGTEL/2025/A0121.